తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం సూర్యాపేట యాద్రాద్రి భువనగిరి
గురువారం
06 ఆగష్టు 2026
పేజీలు : 8



## ప్రభుత్వ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**ఖమ్మం కార్పొరేషన్, ఆగష్టు - 05 (జనంసాక్షి)** విద్యా ప్రమాణాల పెంపు, విద్యార్థుల శ్రేయస్సు, పరిశుభ్రమైన పాఠశాల వాతావరణం కల్పించడంలో ఉపాధ్యాయులు బాధ్యతగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు. బుధవారం ఖమ్మం కార్పోరేషన్ పరిధి రాజేంద్ర నగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల నిర్వహణ, విద్యార్థుల హాజరు, మౌళిక సదుపాయాలు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి గదిని సందర్శించిన కలెక్టర్ విద్యార్థులతో ముచ్చటించి వారి చదువులు, భవిష్యత్ లక్ష్యాలు, అభిరుచుల గురించి అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయులు బోధిస్తున్న విధానం, విద్యార్థుల అభ్యాస సామర్థ్యాలను పరిశీలిస్తూ నాణ్యమైన విద్య అందించేందుకు మరింత కృషి చేయాలని సూచించారు. విద్యార్థులు క్రమశిక్షణ తో చదువుకొని ఉన్నత లక్ష్యాలను సాధించాలని ప్రోత్సహించారు. విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనీఫామ్స్ ప్రతి విద్యార్థికి అన్ని సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని చదువులో రాణించాలని అన్నారు. సమయాన్నీ వృదా చేయకుండా ఉన్న సమయాన్నీ వినియోగించుకుంటూ చదువుతో పాటు క్రీడలలో శ్రద్ద కనబర్చి విద్యార్థులు ప్రథమ స్థానంలో నిలవాలనే లక్ష్యంతో కృషి చేయాలని సూచించారు. జీవితంలో ఎదురయ్యే కష్టాలను ధైర్యంగా ఎదుర్కొని ఆర్థికంగా స్వయం సమృద్ధి సాధించే స్థాయికి ఎదగాలని కలెక్టర్ హితబోధ చేశారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు, విద్యా శాఖ సిబ్బంది, తదితరులు ఉన్నారు.

## ఎస్ఐఆర్ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహిస్తున్నాం

### కలెక్టర్ దివాకర టీఎస్

**ఖమ్మం జిల్లాలో 86.98 శాతం ఓటర్ల వివరాల డిజిటలైజేషన్ పూర్తి**

**ఆగస్టు 17న ముసాయిదా ఓటరు జాబితా.. అక్టోబర్ 19న తుది జాబితా విడుదల**



**ఖమ్మం కార్పొరేషన్, ఆగస్టు 5 (జనంసాక్షి):** భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని పూర్తి పారదర్శకంగా నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ తెలిపారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. ఖమ్మం జిల్లాలో ఇప్పటివరకు 86.98 శాతం ఓటర్ల వివరాల డిజిటలైజేషన్ పూర్తయ్యిందని, పోలింగ్ స్టేషన్ వారీగా డిజిటలైజేషన్ నివేదికను రాజకీయ పార్టీల ప్రతినిధులకు అందజేస్తామని కలెక్టర్ తెలిపారు. ప్రత్యేక పరిశీలనలో జిల్లాలో 95,740 మంది ఓటర్లు శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు మారినట్లు, 33,134 మంది మరణించినట్లు గుర్తించామని, మరో 42,814 మంది ఓటర్ల మ్యాపింగ్ ఇంకా పూర్తి కాలేదని వెల్లడించారు. తెలంగాణ రాష్ట్రానికి సంబంధించి ఎన్నికల సంఘం సవరించిన ఎస్ఐఆర్ షెడ్యూల్‌ను విడుదల చేసిందని పేర్కొంటూ, ఆగస్టు 10 నాటికి ఓటర్ల వివరాల డిజిటలైజేషన్‌తో పాటు పోలింగ్ స్టేషన్ల హేతుబద్ధీకరణ ప్రక్రియను పూర్తి చేయాలని తెలిపారు. ఖమ్మం జిల్లాలో 19 కొత్త పోలింగ్ స్టేషన్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపనున్నట్లు, వీలైనంత వరకు ప్రభుత్వ భవనాల్లోనే వాటిని ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఆగస్టు 17న ముసాయిదా ఓటరు జాబితాను ప్రచురించి, సెప్టెంబర్ 16 వరకు అభ్యంతరాలు, క్లెయిమ్‌లను స్వీకరిస్తామని తెలిపారు. అందిన అభ్యంతరాలను అక్టోబర్ 15 నాటికి పరిష్కరించి, అక్టోబర్ 19న తుది ఓటరు జాబితాను ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం విడుదల చేస్తామని వెల్లడించారు. సమావేశంలో ఆర్డీఓ శ్రీనివాస్, ఎస్‌డీసీ సదానందం, కలెక్టరేట్ ఎన్నికల విభాగం పర్యవేక్షకులు రాజు, డీటీ అన్సారీ, కాంగ్రెస్, బీఆర్ఎస్, సీపీఎం, బీజేపీ, టీడీపీ, ఆప్ తదితర రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఆశావాహుల ఆశల కొలువు

**కో-ఆప్షన్ సభ్యుల ఎన్నికపై ఎదురుచూపు**

**మున్సిపాలిటీలో గడువు తీరినా జరగని ఎన్నిక**

వార్తా లోపలి పేజీలో


## సర్ ప్రక్రియను పకడ్బందీగా పూర్తి చేయాలి : కలెక్టర్

వార్తా లోపలి పేజీలో

# ఎల్లమ్మ ఆలయంలో

# ఎర్నింగ్ బర్నింగ్..!

- భక్తుల దోపిడీకి అడ్డుకట్ట ఎప్పుడు..? బీఆర్ఎస్ హయాంలో ఎండోమెంట్‌లో చేర్చినా..
- కోర్టు తీర్పుతో వెనక్కి..! ఇప్పుడు మళ్లీ వసూళ్లపై భక్తుల ఆగ్రహం
- దేవాదాయ శాఖ, ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి జోక్యం చేసుకోవాలని డిమాండ్




**భువనగిరి (జనంసాక్షి):**
యాదాద్రి భువనగిరి పట్టణంలోని శ్రీ ఎల్లమ్మ తల్లి ఆలయంలో భక్తుల నుంచి జరుగుతున్న ఇష్టారాజ్య వసూళ్లపై మరోసారి తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. గతంలో ఈ వ్యవహారంపై పలు కథనాలు, సోషల్ మీడియాలో ఆరోపణలు వచ్చినప్పటికీ పరిస్థితిలో ఎలాంటి మార్పు లేదని భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో, అప్పటి భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి చొరవతో ఎల్లమ్మ తల్లి ఆలయాన్ని దేవాదాయ శాఖ (ఎండోమెంట్) పరిధిలోకి తీసుకువచ్చే ప్రక్రియ చేపట్టారు. అయితే, పగిడిపల్లి గ్రామానికి చెందిన యాదవ కుటుంబీకులు ఈ ఆలయం తమ పూర్వీకుల కాలం నుంచి కుటుంబ ఆధీనంలో ఉన్న దేవాలయమని, దీనిని ఎండోమెంట్‌లో చేర్చడం సరికాదని కోర్టును ఆశ్రయించారు. వారి వాదనలను పరిశీలించిన న్యాయస్థానం ఆలయాన్ని ఎండోమెంట్ పరిధిలోకి చేర్చకూడదని ఉత్తర్వులు జారీ చేసింది.

అయితే, కోర్టు ఉత్తర్వుల తర్వాత కూడా ఆలయ నిర్వహణలో పారదర్శకత కనిపించడం లేదని భక్తులు ఆరోపిస్తున్నారు. ప్రస్తుతం ఆలయ నిర్వహణ కుటుంబీకుల చేతుల్లోనే ఉండగా, భక్తుల నుంచి బోనాలు, మొక్కుబడులు, ప్రత్యేక పూజల పేరుతో ఇష్టానుసారంగా డబ్బులు వసూలు చేస్తున్నారని అంటున్నారు. రసీదులు ఇవ్వకుండా వసూళ్లు జరుగుతున్నాయని, నిర్దిష్ట రుసుముల పేరుతో భక్తులపై ఆర్థిక భారం మోపుతున్నారని ఆరోపిస్తున్నారు.

ఈ అంశంపై గతంలో సోషల్ మీడియాలో కూడా అనేక వీడియోలు, పోస్టులు వైరల్ అయ్యాయి. స్థానిక మీడియాలో వరుస కథనాలు వచ్చినా ఆలయ నిర్వాహకుల తీరు మాత్రం మారలేదని భక్తులు చెబుతున్నారు. రాజకీయ అండదండలు ఉండటంతో నిర్వాహకులు తమకు నచ్చిన విధంగానే వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. రోజురోజుకు ఎల్లమ్మ తల్లి ఆలయానికి వచ్చే భక్తుల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో, భక్తుల విశ్వాసానికి భంగం కలగకుండా దేవాదాయ శాఖ అధికారులు ఈ వ్యవహారంపై ప్రత్యేక దృష్టి సారించాలని భక్తులు కోరుతున్నారు. కోర్టు తీర్పు ఉన్నప్పటికీ, భక్తుల హక్కులు, పారదర్శక నిర్వహణ, అధికారిక రసీదు విధానం వంటి అంశాలపై ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

అదేవిధంగా స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఈ వ్యవహారంపై స్పందించి, ఆలయంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని, నిర్వాహకులతో చర్చించి పారదర్శక వ్యవస్థను తీసుకురావాలని భక్తులు కోరుతున్నారు. ఎన్నో ఏళ్లుగా కొనసాగుతున్న వసూళ్ల ఆరోపణలకు దేవాదాయ శాఖ చెక్ పెడుతుందా..? స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి జోక్యం చేసుకుని భక్తుల సమస్యలకు పరిష్కారం చూపుతారా..? లేక యథాతథ పరిస్థితులే కొనసాగుతాయా..? అన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.

# దేవాలయాల సమర్ధ నిర్వహణే ధ్యేయం..

○ రాష్ట్ర సీత డైరెక్టర్ చిలకపాటి విజయ రాఘవాచార్యులు వెల్లడి

○ ఉమ్మడి జిల్లా దేవాదాయ శాఖ మూడు రోజుల శిక్షణా తరగతులు ప్రారంభం



భద్రాచలం ఆగస్టు 05 (జనంసాక్షి) రాష్ట్రంలో దేవాలయాల సమర్ధ నిర్వహణే ధ్యేయంగా స్టేట్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ట్రైనింగ్ అకాడమీ పని చేస్తుందని సంస్థ డైరెక్టర్ చిలకపాటి విజయ రాఘవాచార్యులు అన్నారు. భద్రాచలంలో దేవాదాయ శాఖ మతపరమైనడఙ', పరిపాలనా సిబ్బందికి 3 రోజుల శిక్షణ తరగతులను భద్రాచలంలోని అంబా సత్రంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత భద్రాచలం దేవస్థానం ఈవో దామోదరరావు జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం జరిగిన శిక్షణ కార్యక్రమంలో సీత డైరెక్టర్ చిలకపాటి విజయ రాఘవాచార్యులు మాట్లాడుతూ ఆలయాల్లో నిత్య ధూప దీప నైవేద్యాలు ఎంతో ముఖ్యమైనవని, ఆగమ శాస్త్ర నిబంధనల ప్రకారం పూజాధికాలు జరగాలని స్పష్టం చేశారు. వైదిక సిబ్బంది రామాయణంలోని ధర్మ నిరతిని సిబ్బంది అలవర్చుకోవాలని, హితవువిధుల నిర్వహణలో ఓర్పు, నేర్పు అవసరమని తెలిపారు. అనంతరం దేవస్థానం ఈవో కె.దామోదర్‌రావు మాట్లాడుతూ ఆదాయ వ్యయాల పారదర్శకతపై సిబ్బందికి కచ్చితమైన సూచనలు అందేశారు. ఆలయ సిబ్బంది సమయపాలన పాటించాలని, సమన్వయంతో పనిచేసి ఆలయ కీర్తిని పెంచాలని అన్నారు. తవాస్మి అకాడమీ శ్రీరామ చక్రధర్ మాట్లాడుతూ ఆధునిక సాంకేతికతను ఆలయాల నిర్వహణలో ఉపయోగించాలని, ఆలయాల రికార్డుల భద్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. భక్తులతో మర్యాదపూర్వకంగా నడుచుకునే విధానంపై అవగాహన కల్పించారు. ఈ శిక్షణ కార్యక్రమంకు ఉమ్మడి జిల్లాలోని దేవాదాయ శాఖకు చెందిన ఉద్యోగులు, వైదిక సిబ్బంది పాల్గొన్నారు.



## కిడ్నీ బాధితుడికి వసుధ ఫౌండేషన్ రూ.10 వేల ఆర్థిక సాయం

### మంత్రి తుమ్మల చేతుల మీదుగా చెక్కు అందజేత

భద్రాచలం ఆగస్టు 05 (జనంసాక్షి) కిడ్నీ సమస్యతో బాధపడుతున్న భద్రాచలం పట్టణానికి చెందిన పూజిత్ వైద్య చికిత్స కోసం వసుధ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ.10 వేల ఆర్థిక సహాయాన్ని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు బుధవారం అందజేశారు. కిడ్నీ సంబంధిత వ్యాధితో చికిత్స పొందుతున్న పూజితకు ఆర్థిక చేయూత అందించాలని కుటుంబ సభ్యులు వసుధ ఫౌండేషన్ చైర్మన్ మంతెన వెంకటరామరాజును కోరగా, ఆయన సానుకూలంగా స్పందించి వెంటనే సహాయం అందించాలని వసుధ ఫౌండేషన్ ఉమ్మడి ఖమ్మం జిల్లా కన్వీనర్ వేగేశ్న శ్రీనివాసరాజుకు సూచించారు. దీంతో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేతుల మీదుగా బాధిత కుటుంబ సభ్యులకు రూ. 10 వేల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి ధైర్యం చెప్పిన మంత్రి, పూజిత్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు, వసుధ ఫౌండేషన్ ఉమ్మడి ఖమ్మం జిల్లా కన్వీనర్ వేగేశ్న శ్రీనివాసరాజు పాల్గొన్నారు.



## ఆర్థిక సహాయం అందజేత

### ముద్దసాని కిరణ్ రెడ్డి

వలిగొండ, ఆగస్టు 5 (జనం సాక్షి ) మండలం లోని మొగిలిపాక గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు శ్యామల నరేష్ అమ్మ అనారోగ్యంతో మరణించాగా. వారి పార్థివ దేహానికి పూలమాల వేసి వారి కుటుంబానీ పరామర్శించి 10,000 రూపాయలు ఆర్థిక సహాయం చేసిన శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థాన మాజీ చైర్మన్ ముద్దసాని కిరణ్ రెడ్డి.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు బిక్షపతి, గ్రామ సర్పంచ్ జడిగే బుచ్చయ్య యాదవ్,ఉప సర్పంచ్ షేక్ సైదులు,వార్డు సభ్యులు పబ్బు వెంకటేష్,మచ్చ సునీత స్వామి,మాజీ సర్పంచ్ జక్కుల శంకరయ్య మాజీ ఉప సర్పంచ్ భీమనబోయిన నరసింహ,మాజీ ఉప సర్పంచ్ విష్ణు చారి,పాల సంఘం డైరెక్టర్ సింగం మహేష్,మాజీ పాలసంగం చైర్మన్లు జక్క ఇంద్ర రెడ్డి,పబ్బు సత్తయ్య ,మద్ది పాండు రంగ రెడ్డి,మాజీ వార్డు సభ్యులు జడిగే సత్యరాములు,ముద్దసాని శేఖర్ రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ నాయకులు జక్కు శ్రీనివాస్ రెడ్డి,మచ్చ నవీన్,సింగం శంకరయ్య,జడిగే గోపాల్,ఉక్కుర్తి బిక్షపతి,మొగిలిపాక దుర్గయ్య,పబ్బు మల్లయ్య, పబ్బు నరసింహ, పబ్బు బాలకృష్ణ,చలిచీమల కృష్ణ,భీమనబోయిన మచ్చేందర్,గుండెపురి ఉపేందర్,జడిగే స్వామి,రాపోతుల శ్రీకాంత్ పాల్గొన్నారు.

సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి): ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను పకడ్బందీగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అధికారులను ఆదేశించారు. ఆర్డీవో, తహసీల్దార్‌తో పాటు బీఎల్ఓ సూపర్‌వైజర్లు,



బీఎల్ఓలతో బుధవారం సూర్యాపేట తహసీల్దార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ పాల్గొని మాట్లాడారు.? ఎన్యూమరేషన్ ఫారాల క్షేత్రస్థాయి పరిశీలన సమావేశంలో ప్రధానంగా ఎన్యూమరేషన్ ఫారాల సమర్పణ, డేటా నమోదుపై సమీక్షించారు.ప్రజల నుంచి వచ్చిన ఫారాలను క్షేత్రస్థాయిలో రీ వెరిఫికేషన్ చేసుకోవాలని సూచించారు. ముఖ్యంగా అన్ కలెక్టెడ్ ఫారాలకు సంబంధించి ఆబ్సెంట్, షిఫ్టెడ్, డెడ్ కేటగిరీల వారి వివరాలను పక్కాగా నిర్ధారించుకోవాలని చెప్పారు.ఎక్కడైనా డూప్లికేట్ ఓట్లు లేదా ఒకే రకమైన సమాచారం నమోదై ఉంటే వాటిని వెంటనే గుర్తించి సరి చేయాలని ఆదేశించారు.సవరణ ప్రక్రియకు గడువు పొడిగించినందున లభించిన కాలాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.ఏ ఒక్క అర్హుడి ఓటు మిస్ కాకుండా, ఎలాంటి తప్పుల్లేని ఓటర్ల జాబితాను సిద్ధం చేసే బాధ్యత బీఎల్ఓలు, సూపర్‌వైజర్లపై ఉందన్నారు.కలెక్టరేట్ అధికారులు సైతం మండలాల వారీగా డేటాను క్రాస్ చెక్ చేస్తున్నారని తెలిపారు.ఎన్యూమరేషన్ ఫారంలో డిక్లరేషన్ ఇచ్చేటప్పుడు ఒక్క చోటే దరఖాస్తు చేస్తున్నామని సంతకం చేస్తారని గుర్తు చేశారు. ఒకవేళ కావాలని డూప్లికేట్ ఫారాలు సమర్పించినా, తప్పుడు వివరాలు ఇచ్చినా వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వేణుమాధవ్ రావు, తహసీల్దార్ సాయి గౌడ్, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అర్హులకే ఇందిరమ్మ ఇళ్ల లబ్ధి క్షేత్రస్థాయిలో ఎంపీడీఓ పరిశీలన

వలిగొండ, ఆగస్టు 5 (జనంసాక్షి) ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద నిజమైన అర్హులైన నిరుపేద కుటుంబాలకు గృహ నిర్మాణ ప్రయోజనాలు అందేలా ఎంపీడీఓ జి. జలంధర్ రెడ్డి క్షేత్రస్థాయిలో అర్హతల పరిశీలన చేపట్టారు.బుధవారం మండలం కేంద్రంలో గుడిసెల్లో నివసిస్తున్న కుటుంబాలను గ్రామ పంచాయతీ కార్యదర్శి నాగరాజు, హౌసింగ్ అసిస్టెంట్ ఇంజనీర్ కిరణ్‌లతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా కుటుంబాల నివాస పరిస్థితులు, ఆర్థిక స్థితి, కుటుంబ సభ్యుల వివరాలు తదితర అంశాలను పరిశీలించి ప్రభుత్వం నిర్దేశించిన అర్హత ప్రమాణాల ప్రకారం లబ్ధిదారుల వివరాలను నమోదు చేశారు.ఈ సందర్భంగా ఎంపీడీఓ జి. జలంధర్ రెడ్డి మాట్లాడుతూ...ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా నిజమైన అర్హులైన పేద కుటుంబాలకే ఇళ్ల మంజూరు జరిగేలా ప్రభుత్వం అత్యంత పారదర్శకంగా అర్హతల పరిశీలన నిర్వహిస్తోందని తెలిపారు. ప్రజలు సరైన వివరాలు అందించి అధికారులకు సహకరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పెన్షన్ల చెల్లింపులు, 'జలసిరి' అమలుపై అదనపు కలెక్టర్ పరిశీలన

○లబ్ధిదారులతో నేరుగా మాట్లాడిన అదనపు కలెక్టర్ భాస్కర్ రావు

○త్వరలో బ్యాంకుల ద్వారానే పెన్షన్ల పంపిణీకి చర్యలు

○హాస్టల్ వసతులు, భోజన నాణ్యతపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని ఆదేశం

మోటకొండూర్,ఆగస్టు 5(జనంసాక్షి): మోటకొండూరు మండల కేంద్రంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు బుధవారం విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా మోటకొండూర్ గ్రామపంచాయతీ కార్యాలయాన్ని సందర్శించి ప్రభుత్వం అందిస్తున్న పెన్షన్ల పంపిణీ తీరును పరిశీలించారు. ప్రస్తుతం లబ్ధిదారులకు అందుతున్న రూ.2,016 పెన్షన్ మొత్తంతో పాటు అదనంగా రూ.16 చెల్లింపులు సరిగ్గా జరుగుతున్నాయా లేదా అనే విషయాన్ని నేరుగా లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. రానున్న రెండు, మూడు నెలల్లో పెన్షన్ల చెల్లింపులను పూర్తిగా బ్యాంకుల ద్వారా నిర్వహించే విధంగా తగిన చర్యలు తీసుకోనున్నట్లు ఆయన ఈ సందర్భంగా వెల్లడించారు.

**జలసిరిపై ప్రజల్లో అవగాహన పెంచాలి**

ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన 'జలసిరి' కార్యక్రమం అమలు తీరుపై ఎంపీడీఓను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రతి ఒక్కరూ తమ ఇళ్లలో ఇంకుడు గుంతలు, వ్యవసాయ క్షేత్రాల్లో ఫామ్ పాండ్స్ ఏర్పాటు చేసుకునేలా ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. అనంతరం గ్రామంలో కొత్తగా ఏర్పాటు చేసిన ఇంకుడు గుంతలను ఆయన పరిశీలించారు.

**హాస్టల్‌లో మౌలిక వసతుల తనిఖీ**

అనంతరం మోటకొండూర్ గ్రామంలోని మహాత్మా గాంధీ జ్యోతిరావు పూలే హాస్టల్‌ను అదనపు కలెక్టర్ సందర్శించారు. హాస్టల్ వంటశాలతో పాటు విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. సిబ్బంది హాజరు రిజిస్టర్‌ను తనిఖీ చేశారు. ప్రభుత్వం



నిర్దేశించిన మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందిస్తున్నారా లేదా అని ప్రిన్సిపాల్‌ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడి హాస్టల్‌లో అందుతున్న వసతులు, భోజన నాణ్యత, ఇతర మౌలిక సదుపాయాల గురించి ఆరా తీశారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం, మెరుగైన వసతులు అందేలా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ఇందిరా, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన



**సూర్యాపేట (జనంసాక్షి):** సూర్యాపేట పట్టణంలోని 30వ వార్డులో నూతనంగా నిర్మించనున్న సీసీ రోడ్డు పనులకు ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, తెలంగాణ టూరిజం కార్పొరేషన్ మాజీ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ మోరిశెట్టి నివేదిత లక్షాది బుధవారం శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మున్సిపాలిటీ పరిధిలోని ప్రతి వార్డులో ప్రజా సమస్యలను ప్రాధాన్యతతో పరిష్కరిస్తూ, అవసరమైన అభివృద్ధి కార్యక్రమాలను నిరంతరం చేపడుతున్నామని తెలిపారు. ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ షఫీ ఉల్లా, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరికుంట్ల వేణుగోపాల్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వెలుగు వెంకన్న, కౌన్సిలర్లు నామ అరుణ ప్రవీణ్, నాగుల వాసు, ముదిరెడ్డి రమణారెడ్డి, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎలిమినేటి అభినయ్,తండు శ్రీనివాస్, వల్దాస్ దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ అభివృద్ధిలో మండల పార్టీ అధ్యక్షులు కీలకంగా వ్యవహరించాలి



**తుంగతుర్తి ఆగస్టు 5 (జనం సాక్షి)** కాంగ్రెస్ పార్టీ అభివృద్ధిలో నూతనంగా ఎన్నికైన మండల అధ్యక్షులు కీలకంగా వ్యవహరించి రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లాలని స్థానిక శాసనసభ్యులు మందుల సామేలు అన్నారు బుధవారం మండల కేంద్రంలో ఎమ్మెల్యే క్యాపు కార్యాలయంలో నాగారం మండలం చెందిన మహిళలకు కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ చేసి మాట్లాడారు, తుంగతుర్తి సంఘటనలపై మాజీ శాసనసభ్యులు జగ్గారెడ్డి నివేదిక పిసిసి అధ్యక్షులు వారికి అందజేశారని తెలిపారు, గతంలో పీసీసీ అధ్యక్షులు నియమించిన తన నియోజకవర్గంలోని తొమ్మిది మండలాల అధ్యక్షులు వారే కొనసాగుతారని వీరిలో ఎలాంటి మార్పు లేదని అన్నారు, నూతనంగా ఎన్నికైన మండల పార్టీ అధ్యక్షులు గ్రామాల్లోకి వెళ్లి కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం కృషి చేయాలన్నారు, వారు గ్రామాలలో ఉన్న అందరూ కాంగ్రెస్ నాయకులను కలుపుకొని ముందుకు వెళ్లి పార్టీ పటిష్టతపై దృష్టి పెట్టాలని అన్నారు, జూనియర్స్ సీనియర్స్ అనే తేడా లేకుండా అవసరమైతే మండల పార్టీ అధ్యక్షులు ఒక మెట్టు దిగి ఎలాంటి బేసజాలకు పోకుండా అందరిని కలుపుకొని ముందుకు పోవాలన్నారు, ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు రేగటి రవి గౌడ్, పిఎసిఎస్ చైర్మన్ గుడపాటి సైదులు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, గ్రంథాలయ చైర్మన్ గంగరాజు యాదవ్, ఝాన్సీ రెడ్డి, నల్లు రామచంద్రారెడ్డి, పోలె పాక రామచంద్రు, మాచర్ల అనిల్, పెద్ద బోయిన అజయ్ కుమార్, కొండ పరశురాములు, తో పాటు వివిధ గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు.

## విద్యార్థి దశ నుంచే బాలల హక్కులపై అవగాహన అవసరం

○ముత్తిరెడ్డిగూడెంలో 'స్కోప్', 'నీడ్' సంస్థల ఆధ్వర్యంలో అవగాహన సదస్సు

○గుడ్ టచ్, బ్యాడ్ టచ్, టోల్ ఫ్రీ నంబర్లపై విద్యార్థులకు దిశా నిర్దేశం

○బాల్య వివాహాల నిర్మూలనకు విద్యార్థులతో ప్రతిజ్ఞ



**మోటకొండూర్, ఆగస్టు 5(జనం సాక్షి):.** బాలల హక్కుల పరిరక్షణ, బాల్య వివాహాల నిర్మూలన సమాజంలో ప్రతి ఒక్కరి బాధ్యత అని స్కోప్, నీడ్ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు అన్నారు. మోటకొండూర్ మండలం ముత్తిరెడ్డిగూడెంలోని 'మానస విద్యా మందిర్' ప్రైవేట్ పాఠశాలలో బుధవారం స్కోప్ ఎన్ జి వో, నీడ్ ఎన్ జి వో సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో విద్యార్థులకు బాలల హక్కులు, భద్రతపై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. పాఠశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ సోనీ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులకు పలు కీలక అంశాలపై అవగాహన కల్పించారు.

**టోల్ ఫ్రీ నంబర్లను సద్వినియోగం చేసుకోవాలి..**

ఈ సందర్భంగా 'స్కోప్' సంస్థ మండల కోఆర్డినేటర్ కురిమేటి యాదయ్య మాట్లాడుతూ.. సమాజంలో బాల్య వివాహాల నిర్మూలనకు, బాల కార్మిక వ్యవస్థను రూపుమాపడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. బాలల హక్కులకు భంగం వాటిల్లినప్పుడు, ఆపద సమయంలో తక్షణ సహాయం కోసం 1098 (చైల్డ్ లైన్), 100 (పోలీస్), 108 (అత్యవసర వైద్యం), 112 (ఎమర్జెన్సీ) తదితర టోల్ ఫ్రీ నంబర్లను వినియోగించు కోవాలని బాలికలకు సూచించారు.

**గుడ్ టచ్ - బ్యాడ్ టచ్‌పై మెలకువలు..**

'నీడ్' ఎన్జీఓ అధ్యక్షుడు కే. శ్రీశైలం మాట్లాడుతూ.. విద్యార్థినులు గుడ్ టచ్, బ్యాడ్ టచ్ మధ్య తేడాను స్పష్టంగా గుర్తించాలన్నారు. పాఠశాలలో గానీ, బయట గానీ ఎవరైనా మానసిక, శారీరక వేధింపులకు గురిచేస్తే భయపడకుండా వెంటనే ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు లేదా టోల్ ఫ్రీ నంబర్లకు సమాచారం అందించాలని సూచించారు. వేధింపులు ఎదురైనప్పుడు అనుసరించాల్సిన ధైర్యవంతమైన పద్ధతులు, మెలకువలను ఆయన వివరించారు.

**బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ**

అనంతరం పాఠశాల విద్యార్థుల చేత బాల్య వివాహాల నిర్మూలన కొరకు ప్రత్యేక ప్రతిజ్ఞ చేయించారు. సమాజంలో బాల్య వివాహాలను అరికట్టడంలో తమ వంతు పాత్ర పోషిస్తామని విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, సిబ్బంది, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

**మెరుగైన మౌలిక వసతులను కల్పించడమే లక్ష్యం**

**సూర్యాపేట (జనంసాక్షి):** ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ మోరిశెట్టి నివేదిత లక్షాది అన్నారు.బుధవారం జిల్లా కేంద్రంలోని 19వ వార్డులో నూతనంగా నిర్మించనున్న సీసీ రోడ్డు పనులకు వారు శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ నిమ్మల కీర్తి లవన్ గౌడ్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరికుంట్ల వేణుగోపాల్, మున్సిపల్ కౌన్సిలర్లు కొండపల్లి దిలీప్ రెడ్డి, నాగుల వాసు, షేక్ జహీర్, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు, మాజీ కౌన్సిలర్ ఎలిమినేటి అభినయ్, జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షుడు ఆలేటి మాణిక్యం, జిల్లా కాంగ్రెస్ నాయకులు నాగెల్లి అరుణ్ కుమార్, గుణగంటి సైదులు, పిడమర్తి శంకర్, నాయకులు, వార్డు ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



## డ్రగ్స్‌కు దూరంగా.. భవిష్యత్‌కు చేరువగా

**యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో భువనగిరిలో 2కే రన్ - జెండా ఊపి ప్రారంభించిన డీఎస్పీ రవీందర్ యాదవ్**

**భువనగిరి, ఆగస్టు 5 (జనం సాక్షి)** యువతను మత్తుపదార్థాలు, డ్రగ్స్ వంటి వ్యసనాల బారిన పడకుండా చైతన్యపరిచే లక్ష్యంతో యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని భువనగిరి పట్టణంలో యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో బుధవారం 2కే రన్ నిర్వహించారు. యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు మంగ ప్రవీణ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి డీఎస్పీ రవీందర్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా డీఎస్పీ రవీందర్ యాదవ్ మాట్లాడుతూ యువత మత్తుపదార్థాలు, డ్రగ్స్ వంటి వ్యసనాలకు పూర్తిగా దూరంగా ఉండి విద్యపై దృష్టి సారించాలని సూచించారు. ఉన్నత చదువులు అభ్యసిస్తూ జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పిలుపునిచ్చారు. క్షణిక ఆనందం కోసం వ్యసనాలకు బానిసై తమ భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని యువతకు తెలిపారు. సమాజంలో డ్రగ్స్ నిర్మూలనకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు.అనంతరం డీఎస్పీ రవీందర్ యాదవ్, పట్టణ సీఐ రమేష్ కలిసి జెండా ఊపి 2కే రన్‌ను ప్రారంభించారు. కార్యక్రమంలో పట్టణ ఎస్ఐ లక్ష్మీనరసయ్య, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అవేజ్ చిస్తీ, మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జంగిర్, మాజీ కౌన్సిలర్ ఇరపాక నరసింహ, డీసీసీ కార్యదర్శి మజార్ బాయ్‌తో పాటు బట్టు సందీప్, రేగు రమేష్, సన్నీ, మసూద్, నితీష్, సాయిచరణ్, జలీల్, ఆబేద్ తదితరులు పాల్గొన్నారు.




## గీతా కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

**కల్లుగీత కార్మికులకు పింఛన్ నాలుగు వేలకు పెంచాలి**

**10 లక్షల రూపాయలు ఎక్స్ గ్రేషియా చెల్లించాలి**

**కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు**



**సూర్యాపేట(జనంసాక్షి):** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు కల్లుగీత కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు అన్నారు.అమరవీరుల యాదిలో మహబూబాబాద్ లో ప్రారంభమైన గీతన్నల చైతన్య యాత్ర బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రానికి చేరుకున్న సందర్భంగా ఖమ్మం క్రాస్ రోడ్ లో యాత్ర బృందానికి ఘనస్వాగతం పలికారు.జిల్లా కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించారు.అనంతరం పబ్లిక్ క్లబ్ ఆడిటోరియంలో సంఘ జిల్లా అధ్యక్షులు ఎలుగూరి గోవింద్ అధ్యక్షతన జరిగిన బహిరంగ సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.ప్రభుత్వ జీవో ప్రకారం 50 సంవత్సరాలు పైబడిన గీతా కార్మికులందరికీ పింఛన్ ఇవ్వాలన్నారు.రాష్ట్రంలో ఉన్న కోటి తాటి, ఈత చెట్లకు నెంబర్లు వేసి చెట్లను రక్షించాలని డిమాండ్ చేశారు.తాటి, ఈత చెట్లను నరికిన వారిని కఠినంగా శిక్షించాలని కోరారు.ప్రతి సొసైటీకి ఐదు ఎకరాల భూమి ఇవ్వాలన్నారు.కోటి వరాల పథకంలో కల్లుగీత సొసైటీలకు ఇచ్చిన భూములకు ఫెన్సింగ్, నీటి సౌకర్యం కల్పించి తాటి, ఈత ఖర్జూర చెట్లు పెంచాలన్నారు. వృత్తి చేసే వారందరికీ కాటమయ్య రక్షణ కవచం ఇవ్వాలన్నారు.కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎం.వి.రమణ మాట్లాడుతూ నీరాకు రాష్ట్ర బడ్జెట్ లో కేటాయించిన 25 కోట్లు, వీరి సంక్షేమానికి కేటాయించిన 67 కోట్లు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. నీరా కలెక్షన్ సెంటర్ల పనులు పూర్తి చేసి వెంటనే ప్రారంభించాలని కోరారు. ప్రతి జిల్లాలో తాటి,ఈత ఉత్పత్తుల పరిశ్రమను ఏర్పాటు చేయాలని, యువతి యువకులకు ఉపాధి కల్పించాలని ప్రభుత్వానికి సూచించారు. ఆగస్టు 18న సర్దార్ సర్వాయి పాపన్న జయంతి రోజు ట్యాంక్ బండ్ పై పాపన్న విగ్రహాన్ని ప్రతిష్టించాలన్నారు. కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎల్గూరి గోవిందు అధ్యక్షతన జరిగిన ఈ సభలో రాష్ట్ర నాయకులు చౌగాని సీతారాములు, గౌని వెంకన్న, కొండం కరుణాకర్, రాపర్తి శ్రీనివాస్, మద్ది అంజిబాబు,గౌని సాంబయ్య, తుమ్మల సైదయ్య, ఉయ్యాల నగేష్, గుణగంటి కృష్ణ, బత్తుల జనార్దన్, బొడపట్ల జయమ్మ, జెర్రిపోతుల కృష్ణ, గుణగంటి కృష్ణ, బట్టిపెల్లి నాగమల్లయ్య, బోడపట్ల సుదర్శన్, బుర్ర సుధాకర్, తాళ్లపల్లి నరసయ్య, సురుగు రాజేష్ గౌడ్, గుండగాని శ్రీను, కలగాని సోమయ్య, మహేష్, మారయ్య, చంద్రయ్య, పరుశురాములు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# అధికారులు పాఠశాలలను సందర్శించాలి

## కస్తూరిబా పాఠశాల దుస్థితిపై ఎమ్మెల్యే సామేలు ఆగ్రహం

తుంగతుర్తి జులై 5 (జనం సాక్షి) అధికారులు ఎప్పటికప్పుడు పాఠశాలలను తనిఖీలు నిర్వహించి పలు సూచనలు అందించాలని స్థానిక ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు, బుధవారం మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాలలో 35.78 లక్షల నాబార్డ్ నిధులతో చేపట్టనున్న పాఠశాల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసి మాట్లాడారు, ఈ మేరకు పాఠశాల పరిసరాల తో పాటు తరగతి గదులను కలియతిరిగి పరిశీలించారు,పాఠశాల పరిసరాలు అస్తవ్యస్తంగా మారడంతో ఎస్ఓ, వర్కర్లను మందలించి ఆగ్రహం వ్యక్తం చేశారు. పాఠశాల బూజు పట్టి పారిశుధ్యం లోపించిందని అన్నారు, పాఠశాల పరిసరాలు, పాఠశాల గోడలపై ఉన్న బూజును చూసి ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే పాఠశాల తరగతి గదులు, పరిసరాలు అపరిశుభ్రంగా ఉండటాన్ని గమనించారు. గదుల్లో బూజు, మురికి పేరుకుపోవడంతో ఎస్ఓ వసంతను మందలించారు. పక్కనే ఉన్న ఎంఈఓ ను పాఠశాలలలో సందర్శిస్తున్నారా అని అడిగారు, వెంటనే జిల్లా విద్యాశాఖాధికారి అశోక్ కు ఫోన్ చేసి పాఠశాల మొత్తం అస్తవ్యస్తంగా ఉందని వెంటనే ఈ పాఠశాలను సందర్శించి నెలకొన్న సమస్యలపై విచారణ చేపట్టి పారిశుధ్యం లోపించిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. స్వీపర్లుగా పనిచేస్తున్న వారిని పిలిచి వారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వచ్చిన నిధులలో ప్రహరీ గోడపై సోలార్ ఫినిషింగ్ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు, ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ గుడిపాటి సైదులు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రేగటి రవి గౌడ్, మార్కెట్ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, స్థానిక సర్పంచ్ మల్లెపాక సాయి బాబా, గ్రంథాలయ చైర్మన్ వీరబోయిన గంగరాజు యాదవ్, దాయం ఝాన్సీరెడ్డి, దాసరి శ్రీను, పోలెపాక రామచంద్రు, మాచర్ల అనిల్ ,అజయ్, కొండ పరశురాములు నలు రామచంద్రారెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు, నాయకులు పాల్గొన్నారు.



# ప్రభుత్వం అందిస్తున్న ఈ ఉచిత విద్యతోపాటు వసతులను, సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలి: ప్రిన్సిపల్ నీరజ

**నేరేడుచర్ల ఆగస్టు 05 (జనంసాక్షి):** తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న ఉచిత విద్యను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని నేరేడుచర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ పి.నీరజ అన్నారు. బుధవారం విద్యార్థులకు ప్రభుత్వం అందజేసిన ఉచిత నోటు పుస్తకాలను పంపిణీ చేసి మాట్లాడారు.ఇంటర్ విద్యలో ప్రభుత్వం ఎన్నో మార్పులు తీసుకొస్తుంది అన్నారు. ఉచిత విద్యతోపాటు ఇంకా ఎన్నో సౌకర్యాలు, వసతులు కల్పించడం గర్వకారణం అన్నారు.దీంతో పేద, మధ్యతరగతి విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఇప్పటికే ప్రభుత్వం ఉచిత పాఠ్యపుస్తకాలు అందిస్తుండగా ఈ సంవత్సరం నుంచి నోటు పుస్తకాలు కూడా ఉచితంగా పంపిణీ చేయడం విద్యార్థులకు ఒక వరం లాంటిది అన్నారు.ఇంకా రాబోయే రోజుల్లో విద్యార్థులకు అందరికీ ఉచిత ఏకరూప దుస్తులు, మధ్యాహ్న భోజనం, అల్పాహారం అందించేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తుందన్నారు. పేద విద్యార్థులకు ప్రభుత్వం చేస్తున్న కృషికి ముఖ్యమంత్రి మరియు తెలంగాణ విద్యాశాఖ మంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. దీంతో విద్యార్థుల తల్లిదండ్రులకు ఆర్థిక భారం తగ్గి పిల్లలు ఉన్నత చదువులు చదువుకోడానికి మంచి అవకాశాలు ప్రభుత్వం అందిస్తుందన్నారు. ఇటు విద్యార్థులు అటు తల్లిదండ్రులు ప్రభుత్వం అందిస్తున్న ఈ ఉచిత విద్యతోపాటు వసతులను, సౌకర్యాలను సద్వినియోగం చేసుకునేలా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో లైబ్రేరియన్ జానకి రామ్ రెడ్డి, అధ్యాపకులు ప్రణతి, వెంకన్న, శ్రీనివాసులు, సునీత, నరేందర్, ప్రసాద్,అంజయ్య ,వీరు ,వెన్నెల ,అపర్ణ ,వీరేష్, సిబ్బంది అన్వేష్ ,వెంకన్న, దుర్గయ్య, ఖాన్, తదితరులు పాల్గొన్నారు.



# వ్యవసాయ శాఖ అధికారులారా ఐఫోన్ వాడే రైతులు రైతులు కారా?

## ○ ఐఫోన్ యందు ఫర్టిలైజర్ బుకింగ్ యాప్ లేకపోవడంతో యూరియా కొరకు ఇబ్బంది పడుతున్న రైతన్నలు

**పి.ఏ.పల్లి,ఆగష్టు 05(జనంసాక్షి):** తెలంగాణ ప్రభుత్వం రైతులకు యూరియా ఎరువుల పంపిణీని పారదర్శకంగా నిర్వహించేందుకు ఫర్టిలైజర్ బుకింగ్ యాప్‌ను ప్రవేశపెట్టారు.అయితే ఆ యాప్‌ను కేవలం ఆండ్రాయిడ్ ప్లే స్టోర్‌లో మాత్రమే అందుబాటులో ఉంచి,ఐఫోన్ యాప్ స్టోర్‌లో విడుదల చేయకపోవడం తీవ్రమైన వివక్షకు నిదర్శనం.ఐఫోన్ ఉపయోగిస్తున్న కొంతమంది రైతులు ప్రభుత్వం రూపొందించిన ఫర్టిలైజర్ బుకింగ్ యాప్‌ను వారి ఫోన్‌లో ఇన్‌స్టాల్ చేసుకునే అవకాశం లేదు.అంటే వాళ్ల పొలం కోసం అవసరమైన యూరియాను వారి ఫోన్ ద్వారా బుక్ చేసుకోలేరు.అంటే ఐఫోన్ ఉపయోగించే రైతులు ఈ రాష్ట్రంలో లేరా? లేక వారికి ప్రభుత్వ సేవలు అవసరం లేదా? అలాగే ఇప్పుడు యాప్‌కు వచ్చిన కొత్త అప్డేట్ కారణంగా పాత ఆండ్రాయిడ్ వాడుతున్న రైతుల ఫోన్‌లో కూడా యాప్ పనిచేయడం లేదు.ఫర్టిలైజర్ యాప్ అప్డేట్ అయిన ప్రతిసారీ రైతులు కొత్త ఆండ్రాయిడ్ ఫోన్ కొనాలా.?ప్రభుత్వ సేవలను పొందాలంటే రైతులు వ్యవసాయ అధికారులు చెప్పిన ఫోన్ మాత్రమే వాడాలా.?ఐఫోన్ ఉన్న వాళ్ళు రైతులా లేక సాఫ్ట్వేర్ ఇంజినీర్లా..?ప్రభుత్వ సేవలు ప్రజలకు అందుబాటులో ఉండాలి.కానీ ప్రస్తుత పరిస్థితి ఏమిటంటే రైతు వద్ద భూమి ఉందా లేదా అన్నది కాదు కొత్త ఆండ్రాయిడ్ ఫోన్ ఉందా లేదా అన్నదే కీలకంగా మారింది అని రైతన్నలు బాధపడుతున్నారు.

– ఇది అత్యంత బాధాకరం.!

వడ్లపల్లి శేఖర్ రెడ్డి

అంగడిపేట రైతు



ఒక ప్రభుత్వ డిజిటల్ సేవను కేవలం ఒకే ఆపరేటింగ్ సిస్టమ్‌కు పరిమితం చేయడం డిజిటల్ సమానత్వానికి విరుద్ధం.ఇది సాంకేతిక పరిమితి కాదు,ప్రణాళికలో జరిగిన నిర్లక్ష్యం.దీని వల్ల రైతులు తెలంగాణ ప్రభుత్వంపై అసంతృప్తిగా ఉన్నారు.అందుకే సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులకు, సాంకేతిక విభాగం మరియు యాప్‌ను రూపొందించిన సంస్థ ఫర్టిలైజర్ బుకింగ్ యాప్‌ను వెంటనే ఆపిల్ యాప్ స్టోర్ లో విడుదల చేయాలి.పాత ఆండ్రాయిడ్ వెర్షన్లలో కూడా పనిచేసేలా యాప్‌ను ఆప్టిమైజ్ చేయాలి. అలాగే తక్కువ సామర్థ్యం ఉన్న ఫోన్లకు అనుకూలంగా మార్చాలి. భారతదేశం డిజిటల్ ఇండియా వైపు వేగంగా అడుగులు వేస్తున్న ఈ సమయంలో ఒక రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న కీలక సేవ కేవలం ఒకే మొబైల్ ప్లాట్‌ఫామ్‌కు పరిమితం కావడం ఆమోదయోగ్యం కాదు.ఇది వేలాది మంది రైతులు,వారి కుటుంబ సభ్యులు ఎదుర్కొంటున్న వాస్తవ పరిస్థితి.రైతుల కోసం రూపొందించిన వ్యవస్థ నిజంగా రైతులకు ఉపయోగపడాలంటే, అది ప్రతి రైతుకు అందుబాటులో ఉండాలి.

# సమగ్ర అభివృద్ధి ప్రణాళికపై డీఆర్‌డీఓ ఆకస్మిక తనిఖీ

## రెండు రోజుల్లో పూర్తి సమాచారం అందించాలని ఆదేశం

**తిరుమలగిరి (సాగర్), ఆగస్టు 05 ,(జనంసాక్షి):** తిరుమలగిరి సాగర్ మండల పరిషత్ కార్యాలయాన్ని డీఆర్‌డీఓ శేఖర్ రెడ్డి బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రస్తుతం అమలులో ఉన్న సమగ్ర అభివృద్ధి ప్రణాళిక పై సమీక్ష నిర్వహించారు.మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలకు సంబంధించిన పూర్తి సమాచారాన్ని సంబంధిత మండల స్థాయి శాఖల అధికారుల నుంచి రెండు రోజుల్లో సేకరించి, సమగ్ర అభివృద్ధి ప్రణాళికలో పొందుపరచాలని పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. గ్రామాల అభివృద్ధికి అవసరమైన ప్రతి అంశాన్ని సమగ్రంగా నమోదు చేయాలని సూచించారు.అనంతరం రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న జలసిరి కార్యక్రమం పురోగతిని సమీక్షించారు. భూగర్భ జలాల పెంపు లక్ష్యంగా పంట కుంటలు, ఊట కుంటలు, ఇంకుడు గుంతలు, కమ్యూనిటీ ఇంకుడు గుంతలు, డ్రెయిన్ ఎండ్ పాయింట్ ఇంకుడు గుంతలు, బోర్‌వెల్ రీఛార్జ్ స్ట్రక్చర్లు, రూఫ్‌టాప్ రేన్‌వాటర్ హార్వెస్టింగ్ నిర్మాణాలను గ్రామాల్లో విస్తృతంగా చేపట్టాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కే వెంకటయ్య, ఇన్‌చార్జి ఎం పీ ఓ సత్యనారాయణ, మండలంలోని పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



# చేనేత సహకార సంఘాల ఏర్పాటులో కొండా లక్ష్మణ్ బాపూజీ సేవలు మరువలేనివి

## నూతన పాలకవర్గం అభినందన సభలో శాసనమండలి మాజీ సభ్యులు చెరుపల్లి

**చిట్యాల ఆగస్టు 05 (జనం సాక్షి ):** చేనేత కార్మికులను ఆర్థికంగా అభివృద్ధి చేయడం కోసం చేనేత సహకార సంఘాల వ్యవస్థను ఏర్పాటుకు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ చేసిన కృషి మరువలేనిదని శాసనమండలి మాజీ సభ్యులు చెరుపల్లి సీతారాములు అన్నారు. చిట్యాల పట్టణ కేంద్రంలో బుధవారం చేనేత సహకార సంఘ కార్యాలయము ప్రారంభించిన అనంతరం నూతన అధ్యక్షులు గంజి సుధాకర్ అధ్యక్షతన జరిగిన పాలకవర్గ అభినందన సభలో ఆయన మాట్లాడుతూ చిట్యాల లో చేనేత సహకార సంఘం భవనము ఏర్పాటుకు తాను మండల పరిషత్ అధ్యక్షుడిగా,జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ గా ఉన్న కాలంలో 1988లో పాలకేంద్రం ఎదురుగా 377 గజాల భూమిని కొనుగోలు చేశామని తెలిపారు. ఆ భూమిలో నాటి కలెక్టర్ దయాచారి చేతిలో మీదుగా భవన నిర్మాణానికి శంకుస్థాపన చేయించడం జరిగిందని తెలిపారు. అన్ని పార్టీల నాయకుల సహకారం తోటి చేనేత సహకార సంఘ భవనము ఏర్పాటుకు కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. అనంతరం పట్టణ కేంద్రంలోని చేనేత సహకార సంఘ భవన స్థలాన్ని ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో చేనేత సహకార సంఘం మాజీ అధ్యక్షులు చెరుపల్లి రామచంద్రం, మిరియాల శ్రీనివాస్, భక్త మార్కండేయ సంక్షేమ సంగం అధ్యక్షులు జెల్లమనోహర్, కార్యదర్శి గంజి వెంకటేశం, చేనేత సహకార సంఘం ప్రధాన కార్యదర్శి చెరుపల్లి శ్రీనివాస్ ,ఉపాధ్యక్షులు మిర్యాల వెంకటేశం ,కోశాధికారి కోట రాంబాబు, డైరెక్టర్లు వడ్డేపల్లి రాములు, మిర్యాల ప్రకాష్, మిర్యాల నరేందర్, గంజి దేవకమ్మ, కులపెద్దలు సంగిశెట్టి మనోహర్, ఆనందం వెంకటేశం, నాగరాజు,గంజి కనకయ్య , గంజి గోవర్ధన్ ,గుజ్జరి యాదగిరి, తడక మురళి ,పురుషోత్తం, సదానందం,మూడ వెంకటాద్రి ,రఘు,తులసి,దశరథ, చెరుపల్లి రఘునాథం, మిరియాల సత్యనారాయణ ,హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# గ్రామాభివృద్ధికి ప్రజల ప్రతి ఒక్కరూ సహకరించాలి ఆవుల సుందరయ్య

**చిట్యాల , ఆగస్టు 05 (జనం సాక్షి ):** చిట్యాల మండలం చిన్నకపర్తి గ్రామంలో అభివృద్ధి, సమస్యలపై అవగాహన సదస్సుచిన్నకపర్తి గ్రామంలో ఊరి అభివృద్ధి, ఎదుర్కొంటున సమస్యల గురించి గ్రామ మహిళలతో సర్పంచ్, ఇతర అధికారులు చర్చించి, అవగాహన కల్పించారు. గ్రామాభివృద్ధి, స్థానిక సమస్యలపై గ్రామ మహిళలను నేరుగా అడిగి వివరాలు తెలుసుకున్నా గ్రామ సర్పంచ్ ఆవుల సుందరయ్య యాదవ్.వర్షాకాలంలో వ్యాపించే వ్యాధుల (సీజనల్ వ్యాధులు) పట్ల ప్రజలు తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. పారిశుధ్యం ట తాగునీరు: గ్రామంలో పరిసరాల పరిశుభ్రతను పాటించాలని, మంచినీటిని వృథా చేయకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు గ్రామాభివృద్ధికి ప్రజల సహాయ సహకారాలు ఎంతో అవసరమని, ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఇట్టి సదస్సులో పాల్గొన్న ఆవుల సుందరయ్య యాదవ్ గ్రామ సర్పంచ్ ,ఆవుల మాధవి యాదవ్ ,శ్రీనిధి డైరెక్టర్ శ్రీధర్ రెడ్డి,పంచాయితీ కార్యదర్శి,పాకాల నర్సింహా 1వ వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు



# ఘర్ ఘర్ తిరంగాను విజయవంతం చేయాలి..



**ఖమ్మం కార్పొరేషన్, ఆగస్టు 05(జనంసాక్షి )**
దేశభక్తిని చాటే 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమాన్ని జిల్లాలో ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని, పల్లె, పట్టణం అనే తేడా లేకుండా ప్రతి గడపకూ ఈ జాతీయ స్ఫూర్తిని తీసుకెళ్లాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు పిలుపునిచ్చారు. బుధవారం జిల్లా కేంద్రంలో హర్ ఘర్ తిరంగా కన్వీనర్ వేల్పుల సుధాకర్ అధ్యక్షతన జరిగిన సన్నాహక సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా అధ్యక్షులు నెల్లూరు కోటేశ్వరరావు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇచ్చిన పిలుపు మేరకు జరుపుకుంటున్న 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమం ఒక ఉత్సవం మాత్రమే కాదు, అదొక పవిత్రమైన జాతీయ బాధ్యత. మన స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ, జాతి ఐక్యతను చాటిచెప్పే ఈ బృహత్తర కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి. ఖమ్మం జిల్లాలోని ప్రతి పల్లె, ప్రతి వాడలో మువ్వన్నెల జెండా సగర్వంగా ఎగరాలి. పార్టీ శ్రేణులు, నాయకులు అహర్నిశలు శ్రమించి ప్రతి ఇంటికి వెళ్లి ప్రజల్లో జాతీయ స్ఫూర్తిని నింపాలి. ఈ కార్యక్రమాన్ని కేవలం ఒక రాజకీయ కార్యక్రమంగా కాకుండా, ప్రజలందరి పండుగలా మలచాలి" అని ఆయన శ్రేణులకు ఉద్వేగభరితంగా పిలుపునిచ్చారు. అనంతరం ఈ సమావేశంలో పాల్గొన్న బీజేపీ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, హర్ ఘర్ తిరంగా వరంగల్ జోన్ కన్వీనర్ గల్లా సత్యనారాయణ, రాష్ట్ర నాయకులు విద్యాసాగర్ జెంటేల, డోకుపర్తి రవీంద్ర కుమార్ తదితరులు మాట్లాడుతూ... క్షేత్ర స్థాయిలో అనుసరించాల్సిన వ్యూహాలపై అద్భుతమైన మార్గదర్శనం చేశారు. దసరా, దీపావళి లాంటి పండుగలకు ఏ విధంగా అయితే సిద్ధమవుతామో, ఈ జాతీయ పండుగను కూడా అంతే ఘనంగా నిర్వహించాలని, యువతను, మహిళలను పెద్ద ఎత్తున భాగస్వాములను చేస్తూ జాతీయవాదాన్ని ఉరకలెత్తించాలని వారు సూచించారు. ఈ చరిత్రాత్మక సన్నాహక కార్యక్రమంలో కళ్లెం విజయ రెడ్డి, అనంతు ఉపేందర్ రావు, దీకొండ శ్యామ్ సుందర్ విశేషంగా పాలుపంచుకుని తమ వంతు బాధ్యతలను వివరించారు. వీరితో పాటు పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు వీరయ్య, రాజేష్, రవి రాథోడ్, వివిధ మోర్చాల అధ్యక్షులు నరుకుల వెంకటేశ్వర్లు, ఆర్. వి. ఎస్. యాదవ్, మంద సరస్వతి, శ్రీరామనేని మనీ, సుదర్శన్, అల్లిక అంజయ్య, కందుల శ్రీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కాంగ్రెస్ ఎస్సీ విభాగం ప్రధాన కార్యదర్శిగా యాదాల వెంకన్న



**అన్నపురెడ్డిపల్లి ఆగస్టు 5 (జనంసాక్షి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ కమిటీ ఎస్సీ విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శిగా యాదాల వెంకన్న నియమితులయ్యారు. ఈ మేరకు జిల్లా కాంగ్రెస్ కమిటీ ఎస్సీ విభాగం చైర్మన్ గడ్డాల రమేష్ నియామక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా పార్టీ నాయకత్వం మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా క్రమశిక్షణతో పనిచేస్తూ జిల్లా కాంగ్రెస్ పార్టీతో పాటు ఎస్సీ విభాగాన్ని మరింత బలోపేతం చేయాలని సూచించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమన్వయం చేసుకుంటూ ఎస్సీ వర్గాల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆకాంక్షించారు. నియామకంపై స్పందించిన యాదాల వెంకన్న, తనపై విశ్వాసం ఉంచి జిల్లా ప్రధాన కార్యదర్శి బాధ్యతలు అప్పగించిన పార్టీ అధిష్ఠానానికి, జిల్లా నాయకత్వానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతంతో పాటు ప్రజా సమస్యల పరిష్కారానికి అంకితభావంతో పనిచేస్తానని ఆయన పేర్కొన్నారు. యాదాల వెంకన్న నియామకాన్ని పార్టీ నాయకులు, కార్యకర్తలు స్వాగతిస్తూ ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడంలో ఆయన కీలక పాత్ర పోషిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.

# పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణకు రిటర్నింగ్ అధికారికి బీఆర్ఎస్ వినతి..



**బూర్గంపహాడ్ ఆగస్టు 05 (జనంసాక్షి)**
రాష్ట్ర ఎన్నికల సంఘం చేపట్టిన ఎస్ఐఆర్?2026 (SIR–2026) కార్యక్రమంలో భాగంగా ఆగస్టు 10లోపు పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ (రేషనలైజేషన్) మరియు పునర్వ్యవస్థీకరణ ప్రక్రియను పూర్తి చేయనున్న నేపథ్యంలో, పోలింగ్ కేంద్రాల మార్పుపై పినపాక నియోజకవర్గ రిటర్నింగ్ అధికారికి బీఆర్ఎస్ నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సారపాక, తాళ్లగోమ్మూరు, కోయగూడెం గ్రామపంచాయతీల పరిధిలోని పలువురు ఓటర్లు తమ నివాస ప్రాంతానికి సమీపంలో ఉన్న పోలింగ్ కేంద్రాల్లో కాకుండా దూర ప్రాంతాల్లోని పోలింగ్ కేంద్రాలకు వెళ్లి ఓటు వేయాల్సిన పరిస్థితి నెలకొన్నదని వివరించారు. దీంతో ముఖ్యంగా వృద్ధులు, దివ్యాంగులు, మహిళలు మరియు ఇతర ఓటర్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఓటర్ల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఆయా ప్రాంతాలకు సమీపంలో ఇప్పటికే ఉన్న పోలింగ్ కేంద్రాల్లోనే సంబంధిత బూత్‌లను ఏర్పాటు చేయాలని, దూర ప్రాంతాలకు కేటాయించిన పోలింగ్ బూత్‌లను సమీప కేంద్రాలకు మార్చాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి, పినపాక నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి రాహుల్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు జలగం జగదీష్, కొనకంచి శ్రీనివాసరావు, తుపాకుల రవి, తిరుపతి ఏసోబు, సోము లక్ష్మీ చైతన్య రెడ్డి, చల్లకోటి పూర్ణచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

# పిఆర్సి ప్రకటించేదాకా ధర్నాల ఆగవు

- ఆగస్టు 7న పాఠశాలల్లో నిరసనలు
- ఆగస్టు 12 13న కేంద్రాలలో మెమోరాండంలు
- 19 జిల్లా కేంద్రంలో ధర్నాలు, పిఆర్సి ప్రకటించేదాకా నల్ల బ్యాడ్జీలతో విధులకు హాజరు
- ఆగస్టు 21 నుండి 26 వరకు రాష్ట్ర జిల్లా బృందాల పర్యటన, జిల్లా కేంద్రాల్లో ప్రెస్ మీట్
- ఆగస్టు 29న ఇందిరా పార్కులో మహాధర్నా



**ఆళ్లపల్లి ఆగస్టు 5 (జనంసాక్షి) :**
టి పి టి ఎఫ్ ఆళ్లపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో వివిధ పాఠశాలల్లో సభ్యత్వ నమోదు కార్యక్రమం. ఈ కార్యక్రమంలో టిపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జోగ రాంబాబు,టి పి టి ఎఫ్ మండల అధ్యక్షులు బి బోజ్య,మాట్లాడుతూ యూయస్పీసి ఉపాధ్యాయ, విద్యా రంగ సమస్యల పరిష్కారానికి దసలవారీగా పోరాటాలు నిర్వహించాలని ఉపాధ్యాయ సంఘాల పోరాటకమిటీ (యూయాస్పిసి) నిర్ణయించిందని తెలిపారు విద్యా రంగానిక ి(15%)నిధులు కేటాయించి హామీ ఇవ్వాలని జీవో 2018 కి అనుగుణంగా సర్వీస్ నిబంధనలు రూపొందించి పర్యవేక్షణ అధికారుల పోస్టులు భర్తీ చేయాలని కోరుతూన్న పట్టించుకోవడంలేదని విమర్శించారు సిపిఎస్ రద్దు చేయాలని మెమో 57 ప్రకారం 2023 డీఎస్సీ టీచర్లకు పాత పెన్షన్ వర్తింపజేయాలని తెలిపారు విద్యాశాఖలో బీసీ గిరిజన గురుకులాల టైం టేబుల్ మార్చాలని మోడల్ స్కూల్ ను ఎయిడెడ్.స్కూల్ ను విద్యాశాఖలో విలీనం చేయాలని అన్నారు కేజీవిపి యు ఆర్ ఎస్,సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగుల కనీస వేతనాలు అమలు చేయాలని తెలిపారు జీవో 317 బాధితులకు న్యాయం చేయాలని జీవో 190 అమలు చేయాలని ప్రభుత్వాన్ని ఘాటుగా హెచ్చరించారు ఐదు వాయిదాల కరువు భత్యం(డి ఎ) ను వెంటనే ప్రకటించాలని పిఆర్సి నివేదికను వెంటనే తెప్పించుకొని అమలు చేయాలని తెలిపారు పెండింగ్ బిల్లులను ప్రతి నెల 2000 కోట్ల చొప్పున విడుదల చేయాలని హెల్త్ కార్డులు పూర్తిస్థాయిలో అమలు చేసి చొరవ చూపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు పిఆర్సి ప్రకటించేదాకా ప్రతిరోజు నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరుకావాలని యూయస్పిసి పిలుపునిచ్చిందని తెలిపారు ఈ కార్యక్రమంలో కొమరం లాలయ్య,కుంజ రామయ్య,ఎన్ రామకృష్ణ కొమరం వసంతరావు,యాప హరినాథ్, బి శ్రీను, కుమార్ రాజా,బి చిన్ని తదితరులు పాల్గొన్నారు.

# ఆశావాహుల ఆశల కొలువు

## కో-ఆప్షన్ సభ్యుల ఎన్నికపై ఎదురుచూపు

## మున్సిపాలిటీలో గడువు తీరినా జరగని ఎన్నిక

**మధిర, ఆగస్టు 05 (జనంసాక్షి):**
మున్సిపాలిటీ ఎన్నికలు ముగిసి ఆరు నెలలు కావస్తున్నా మధిర మున్సిపాలిటీలో కోఆప్షన్ సభ్యుల నియామకంపై ఉలుకు పలుకు లేని పరిస్థితి. మున్సిపల్ ఆక్ట్ ప్రకారం ఎన్నికలు పూర్తయి పాలకవర్గం కొలువుతీరిన నెలరోజుల నుండి వంద రోజులలోపు కో–ఆప్షన్ సభ్యుల నియామకానికి సంబంధించి నోటిఫికేషన్ ఇవ్వాల్సి ఉంటుంది రాజ్యాంగ పరిధిలో నిర్వహించాల్సిన ఈ ప్రక్రియపై మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ సంబంధిత ఆదేశాలతో నాలుగు నెలల క్రితమే నియమకాన్ని నిర్వహించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించడం గమనార్హం. మధిర మున్సిపాలిటీ పరిధిలో ఈ ప్రక్రియలు నిర్వహించేందుకు గాను నోటిఫికేషన్ విడుదలకు సంబంధించి ఇప్పటివరకు అధికారులు స్పందించకపోవడం పై ఆశావాహులు అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. మున్సిపాలిటీ పరిధిలో 22 వార్డులకు సంబంధించి కౌన్సిలర్ల తో పాటు నలుగురు కో–ఆప్షన్ సభ్యులుగా నియమించేందుకు నోటిఫికేషన్ విడుదల చేయాల్సి ఉంది. ఈ నలుగురు సభ్యులలో రెండు మైనార్టీ కేటగిరీలలో ముస్లిం క్రిస్టియన్ బుద్ధిష్టులు పార్టీలు ఇతర మైనార్టీ వర్గాలకు చెందిన వారు దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం ఉంటుంది. మిగిలిన రెండు స్థానాల్లో ఇతరులకు అనగా గతంలో సర్పంచులుగా వార్డు సభ్యులుగా కౌన్సిలర్లుగా మున్సిపల్ చైర్ పర్సన్ గా పనిచేసిన వారికి దరఖాస్తు చేసుకునే అవకాశం ఉంటుంది. స్వతంత్రత కు అవకాశం ఇవ్వాల్సిన ఈ కోఆప్షన్ సభ్యుల ఎంపిక ప్రక్రియలో పరోక్షంగా ప్రత్యక్షంగా అధికార పార్టీకి చెందిన వారే నామినేషన్లు దాఖలు చేసుకునే అవకాశం ఎంపిక అవకాశం ఉంటుంది. ప్రస్తుతం మధిర మున్సిపాలిటీలో నాలుగు స్థానాలకు సంబంధించి కాంగ్రెస్ పార్టీ మిత్రపక్షం టిడిపి మరో మిత్రపక్షం గా వ్యవహరించినట్లుగా కొనసాగుతున్న సిపిఐ తమకు కో ఆప్షన్ స్థానాల్లో అవకాశం ఉంటుందని ఆశిస్తుండగా, మైనార్టీ విభాగంలో రెండు స్థానాలతో పాటు మిగిలిన రెండు స్థానాల్లో కూడా కాంగ్రెస్ పార్టీ కి చెందిన వారికే అవకాశం కల్పించే దిశగా చర్చ కొనసాగుతున్నదని తెలుస్తోంది. ఇప్పటికే మధిర మునిసిపాలిటీ లో పాలకవర్గానికి సమాంతరంగా అభివృద్ధి కమిటీ పేరుతో నిర్ణయాధికారాలు కొనసాగుతున్న పరిస్థితిపై రాజకీయ పక్షాల నుండి విమర్శలు వెలువెత్తుతున్న క్రమంలో కో–ఆప్షన్ సభ్యులు ఎంపికపై ఈ ప్రభావం తీవ్రంగా ఉండే అవకాశం ఉన్న క్రమంలో నియామక ప్రక్రియను వాయిదా వేస్తూ వస్తున్నట్లు సమాచారం. అయితే మున్సిపల్ ఎన్నికల నిబంధన నియమావళి తో పాటు రాజ్యాంగ ప్రక్రియ మేరకు



తప్పనిసరిగా నిర్ణీత గడువులో కో ఆప్షన్ సభ్యుల నియామకం పూర్తి చేయాల్సి ఉన్న నేపథ్యంలో ఇప్పటికైనా అధికారులకు ఈ అంశంపై దృష్టి సారించాలని ఆశావాహులు కోరుతున్నారు.

# మున్సిపల్ ఆస్తి ధ్వంసంపై ఫిర్యాదు

- బాధ్యులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి
- మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్



**భువనగిరి, ఆగస్టు 5 (జనంసాక్షి)**

భువనగిరి పట్టణంలోని మెయిన్‌రోడ్డులో రామస్వామి యాదవ్ హోటల్ పక్కనున్న మున్సిపల్ కమర్షియల్ దుకాణాన్ని చట్టబద్ధమైన అనుమతులు, మున్సిపల్ కౌన్సిల్ తీర్మానం, ఆర్అండ్‌బీ శాఖ సాంకేతిక నివేదిక లేకుండానే రోడ్డు విస్తరణ పేరుతో కూల్చివేశారని మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ ఆరోపించారు. ఈ ఘటనపై బాధ్యులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ మేరకు అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు)కు లిఖితపూర్వక ఫిర్యాదు చేసిన అనంతరం కౌన్సిలర్లు పాశం అమర్నాథ్, జంగిటి వినోద్ కుమార్‌లతో కలిసి కూల్చివేత జరిగిన ప్రాంతాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా జహంగీర్ మాట్లాడుతూ, మున్సిపాలిటీకి అద్దె రూపంలో నిరంతర ఆదాయం అందిస్తున్న దుకాణాన్ని నిబంధనలను విస్మరించి కూల్చివేయడం వల్ల స్థానిక సంస్థకు ఆర్థిక నష్టం వాటిల్లిందని పేర్కొన్నారు. ప్రభుత్వ ఆస్తిని ధ్వంసం చేసిన అధికారులు లేదా ప్రైవేట్ వ్యక్తులు ఎవరైనా వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.మున్సిపల్ స్థలం విస్తీర్ణంపై వెంటనే సర్వే నిర్వహించి ప్రభుత్వ భూమిని ఆక్రమణల నుంచి రక్షించాలని కోరారు. అలాగే రూ.10 లక్షల వ్యయంతో కొత్త దుకాణ నిర్మాణ ప్రతిపాదనకు ముందు కూల్చివేతకు సంబంధించిన అన్ని నిబంధనలు పాటించారా లేదా అనే అంశంపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై పోలీసు ఫిర్యాదు నమోదు చేసి తగిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.



## కంటి సమస్యలను నిర్లక్ష్యం చేయవద్దు

**సూర్యాపేట(జనంసాక్షి):**

కంటి ఆరోగ్యంపై నిర్లక్ష్యం చేయకుండా ప్రతి ఒక్కరూ అవసరమైన సమయంలో వైద్య పరీక్షలు చేయించుకోవాలని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్ష్మాధి అన్నారు.బుధవారం సూర్యాపేట పట్టణంలోని 19వ వార్డులో ఆ వార్డు కౌన్సిలర్ పిడమర్తి కీర్తి లవన్ ఆధ్వర్యంలో ఏఆర్ ఐ హాస్పిటల్ నిర్వాహకులు పాషా సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని వారు ప్రారంభించి మాట్లాడారు.ప్రస్తుత జీవనశైలి, ఆహారపు అలవాట్ల కారణంగా కంటి సమస్యలు పెరుగుతున్నాయని, చిన్న సమస్యలను కూడా నిర్లక్ష్యం చేయకుండా ముందస్తుగా పరీక్షలు చేయించుకోవడం ద్వారా తీవ్రమైన అనారోగ్యాన్ని నివారించవచ్చన్నారు. ప్రజలు ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకుని కంటి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరికుంట్ల వేణుగోపాల్, మున్సిపల్ కౌన్సిలర్లు కొండపల్లి దిలీప్ రెడ్డి, నాగుల వాసు, షేక్ జహీర్, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు, ఎలిమినేటి అభినయ్, జిల్లా కాంగ్రెస్ సేవాదల్ అధ్యక్షుడు ఆలేటి మాణిక్యం, జిల్లా కాంగ్రెస్ నాయకులు నాగెల్లి అరుణ్ కుమార్, నాగు నాయక్, గుణగంటి సైదులు, డాక్టర్ బషీర్, డాక్టర్ తేజస్విని, హాస్పటల్ సిబ్బంది, నాయకులు, వార్డు ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



## భజన నినాదాలతో మార్మోగిన భద్రగిరి

- రాష్ట్రస్థాయి భజన పోటీలకు విశేష స్పందన
- పురాతన కళల పరిరక్షణకు వేదిక

**భద్రాచలం ఆగస్టు 05 (జనంసాక్షి)**

భద్రాద్రి పుణ్యక్షేత్రం మూడు రోజుల పాటు భక్తి, సంగీతం, సాంస్కృతిక వైభవంతో కళకళలాడింది. నృసింహ ఉపాసకులు డా. కృష్ణ చైతన్య స్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి భజన పోటీలు ఘనంగా ముగిశాయి. వివిధ రాష్ట్రాల నుంచి తరలివచ్చిన భజన బృందాలు హరి నామ సంకీర్తనలు, సాంప్రదాయ భజనలతో భద్రగిరిని మార్మోగించాయి. ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన ఈ పోటీల్లో కళాకారులు భజనలు, వాయిద్య విన్యాసాలతో తమ ప్రతిభను ప్రదర్శించారు. భక్తి భావంతో సాగిన ప్రదర్శనలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకోగా, వేలాది మంది భక్తులు కార్యక్రమాన్ని ఆస్వాదించారు. ఈ సందర్భంగా డా. కృష్ణ చైతన్య స్వామి మాట్లాడుతూ భజన అనేది కేవలం కళ మాత్రమే కాదని, భారతీయ సంస్కృతి, సనాతన ధర్మానికి ప్రతీక అని అన్నారు. పురాతన కళలను పరిరక్షించి భావితరాలకు అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొంటూ, ధర్మ పరిరక్షణ కోసం అందరూ ఒక్కటిగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. పోటీల్లో ప్రతిభ కనబరిచిన భజన బృందాలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేయడంతో పాటు పాల్గొన్న ప్రతి కళాకారుడికి సర్టిఫికెట్లు, జ్ఞాపికలను అందించి సత్కరించారు. రాష్ట్రస్థాయిలో నిర్వహించిన ఈ భజన పోటీలు భక్తి, సంగీతం, సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు ఒక గొప్ప వేదికగా నిలిచాయని భక్తులు, కళాకారులు అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో డా. కృష్ణ చైతన్య స్వామి, న్యాయనిర్ణేతలు శ్రీధర్ శర్మ, సీతారామ చంద్రమూర్తి, నలిన్ కుమార్ శర్మ, శ్రీనివాస శర్మ, నృసింహ భక్త కుటుంబ సభ్యులు, భజన బృందాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డుపైనే మురికినీరు కాలువను పూడ్చిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్

**మాదుగులపల్లి, ఆగస్టు 5 ( జనంసాక్షి ):**

మాదుగులపల్లి మండలం పాములపాడు గ్రామంలోని అయ్యప్ప కిరాణం దుకాణం పక్కన డ్రైనేజీ వ్యవస్థ అత్యంత అస్తవ్యస్తంగా తయారైంది. మురికినీరు బయటకు వెళ్లే కాలువ లేకపోవడంతో డ్రైనేజీ నీరంతా నేరుగా సీసీ రోడ్డుపైకి చేరి, దారి పొడవునా తీవ్రస్థాయిలో బురద ఏర్పడింది. దీంతో ఆ మార్గంలో నడిచే బాటసారులు, వాహనదారులు తీవ్ర అవస్థలు పడుతున్నారు అసలు డ్రైనేజీ కాలువ లేకుండా చేసిన వ్యక్తుల వల్లే ఈ సమస్య తలెత్తిందని, సదరు వ్యక్తులపై చట్టరీత్యా తక్షణ చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు పంచాయతీ కార్యదర్శికి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు కాలువ ఆక్రమణ లేదా మూసివేత వల్ల పరిసర ప్రాంతాల్లో దుర్వాసన వెదజల్లుతోందని, నిల్వ ఉన్న నీటితో దోమలు వ్యాప్తి చెంది రోగాల బారిన పడే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు పంచాయతీ యంత్రాంగం తక్షణమే స్పందించి రోడ్డుపై ఉన్న బురదను తొలగించి, కాలువను పునరుద్ధరించాలని, ఇందుకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పాములపాడు ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## ఛాంబర్ ఆఫ్ కామర్స్ సభ్యత్వ నమోదు కోసం ప్రత్యేక కమిటీ నియామకం



**భద్రాచలం ఆగస్టు 05 (జనంసాక్షి)**

భద్రాచలంలోని శ్రీ సీతారామ ఛాంబర్ ఆఫ్ కామర్స్ నూతన సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని వేగవంతం చేసేందుకు ప్రత్యేక కమిటీని నియమించింది. ఈ కమిటీలో ఇజ్జాడ బాబ్జీరావు, యశోద రామచంద్రరావు, తాండ్ర వెంకటరమణారావు, పరిమి సోమశేఖర్, చల్లగుళ్ల నాగేశ్వరరావు, వాకచర్ల లక్ష్మీనారాయణ సభ్యులుగా ఉన్నారు. ఈ కమిటీ సభ్యులు ఆగస్టు 31లోపు సభ్యత్వ నమోదు ప్రక్రియను పూర్తి చేసి, కొత్త సభ్యులను ఛాంబర్‌లో చేర్పించేందుకు అవసరమైన చర్యలు చేపట్టనున్నారు. ఈ సందర్భంగా శ్రీ సీతారామ ఛాంబర్ ఆఫ్ కామర్స్ కార్యదర్శి చెరుగుళ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ, వ్యాపారులు అధిక సంఖ్యలో సభ్యత్వం పొందాలని కోరారు. సభ్యత్వ నమోదు ద్వారా వ్యాపారుల సమస్యలను సమిష్టిగా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడంతో పాటు, వ్యాపారాభివృద్ధికి అవసరమైన కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. సభ్యత్వం పొందదలచిన వ్యాపారులు కమిటీ సభ్యులను సంప్రదించి ఈ నెల 31లోపు తమ పేర్లను నమోదు చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## వర్షాలకు ఇంటి గోడలు కూలివేత..

### ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని వినతి

**అశ్వాపురం, ఆగస్టు 5 (జనంసాక్షి):**

గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా అశ్వాపురం మండలం అమెర్డ గ్రామ పంచాయతీ పరిధిలోని పాత అమెర్డ గ్రామానికి చెందిన బొల్ల గంగరాజు నివాస గృహం గోడలు కూలి దెబ్బతిన్నాయి. ఈ విషయాన్ని తెలుసుకున్న గ్రామ పంచాయతీ అధికారి (జీపీఓ) రమాదేవి, అమెర్డ ఉపసర్పంచ్ మేకల అంజిబాబుతో కలిసి ఘటన స్థలాన్ని పరిశీలించి నష్టం వివరాలను పంచనామా నిర్వహించారు.బాధిత కుటుంబానికి తెలంగాణ ప్రభుత్వం రెండో విడతలో అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇల్లు పథకం కింద గృహాన్ని మంజూరు చేసి ఆదుకోవాలని పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లును గ్రామస్థులు, ప్రజాప్రతినిధులు కోరారు.



## పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధించాలి



**సూర్యాపేట (జనంసాక్షి):**

సీపీఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధించాలని డిమాండ్ చేస్తూ టీఎస్ సిపిఎస్ఈయు ఆధ్వర్యంలో ఆగస్టు 23న లక్ష మంది సిపిఎస్ ఉద్యోగులతో హైదరాబాద్ లో జరిగే బహిరంగ సభ గోడ పత్రికను బుధవారం జిల్లా పరిషత్ కార్యాలయంలో జడ్పీ డిప్యూటీ సీఈవో మహాలక్ష్మి, సంఘ జిల్లా అధ్యక్షులు లక్కపాక ప్రవీణ్ కుమార్ జిల్లా కోశాధికారి గుయ్యని ప్రసాద్ తో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ పర్యవేక్షకులు నరేందర్ రెడ్డి, కృష్ణమోహన్, సీనియర్ అసిస్టెంట్ పద్మనాభం, వలియాద్ బేగం, హాసన్ అలీ, మమత,టైపిస్ట్ దశరథ,నాగేశ్వరావు,జూనియర్ అసిస్టెంట్లు సంపత్ కుమార్, జ్ఞాన్ వర్ధన్ రెడ్డి, నాగరాజు, నవీన్, ఉష, జ్యోతి,రవివర్మ తదితరులు పాల్గొన్నారు.

## నూతన కమిటీ ఎన్నిక



సూర్యాపేట (జనంసాక్షి): ది సూర్యాపేట జిల్లా ఆర్యవైశ్య మ్యారేజ్ లైన్స్ అసోసియేషన్ నూతన కమిటీని బుధవారం శ్రీశైలంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.సంఘ అధ్యక్షులుగా బండారు రమేష్,కార్యదర్శిగా నోముల వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులుగా మాశెట్టి మంగమ్మ, కోశాధికారిగా తాటికొండ వెంకన్నను ఎన్నుకున్నారు. రెండేళ్ల కాలపరిమితికి గాను ఈ ఎన్నికలు నిర్వహించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన జిల్లా అధ్యక్షులు బండారు రమేష్ మాట్లాడుతూ పేద ఆర్యవైశ్యులకు ఉచితంగా సేవలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ది సూర్యాపేట జిల్లా ఆర్యవైశ్య మ్యారేజ్ లైన్స్ అసోసియేషన్ నాయకులు బెలిదే శ్రీనాథ్, నూనే పాండయ్య, నరేంద్రుని నవీన్,గజ్జి రమేష్, మిర్యాల సంపత్, వీర్లపాటి కేశవులు, గార్లపాటి జితేందర్, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి ఎఫ్ ఎఫ్ ఎస్ యాప్ ద్వారానే ఎరువుల బుకింగ్

## ఖమ్మం రూరల్ మండల వ్యవసాయ అధికారి జె. ఉమా నగేష్

**ఖమ్మం రూరల్, ఆగస్టు 05 (జనం సాక్షి ):** రైతులకు ఎరువుల సరఫరాను మరింత పారదర్శకం గా, సులభంగా, క్రమబద్ధంగా అందించేందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన విధానాన్ని ఆగస్టు 6, 2026 నుంచి ఖమ్మం రూరల్ మండలంలోని అన్ని ఎరువుల విక్రయ కేంద్రాల్లో అమలు చేయనున్నట్లు మండల వ్యవసాయ అధికారి జె. ఉమా నగేష్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ విధానంలో రైతులు యూరియా, డీఏపీ, ఎంఓపీ, కాంప్లెక్స్ ఎరువులు సహా అన్ని రకాల ఎరువులను ఈఈూ మొబైల్ యాప్ ద్వారా ముందస్తుగా బుక్ చేసుకునే అవకాశం కల్పించారు. రైతులు ఆధార్ నంబర్, ఫాఖ ద్వారా యాప్‌లో లాగిన్ అయి, తమ భూమి వివరాలను ధృవీకరించుకుని, అవసరమైన పంట, ఎరువు రకం, పరిమాణం, సమీపంలోని అధీకృత ఎరువుల డీలర్‌ను ఎంపిక చేసి బుకింగ్ పూర్తి చేయాలి. బుకింగ్ పూర్తయిన అనంతరం రైతులకు ఖీఖీ కోడ్‌తో కూడిన బుకింగ్ ఐడీ లభిస్తుంది. ఎంపిక చేసిన ఎరువుల విక్రయ కేంద్రంలో ఆ ఖీఖీ కోడ్‌ను ఖనీూ యంత్రం ద్వారా స్కాన్ చేసి, వ-ఐఇఐ పూర్తి చేసిన తర్వాత ఎరువులను పొందవచ్చని తెలిపారు. ఈ విధానం వల్ల ఎరువుల పంపిణీలో పారదర్శకత పెరగడంతో పాటు, రైతులు దుకాణాల వద్ద ఎక్కువసేపు వేచి ఉండాల్సిన అవసరం తగ్గుతుందని పేర్కొన్నారు. రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, అవసరమైన ఎరువులను ముందుగానే ఈఈూ యాప్ ద్వారా బుక్ చేసుకోవాలని సూచించారు. అలాగే మండలంలోని అన్ని ఎరువుల డీలర్లు ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం ఈఈూ విధానం ద్వారానే ఎరువుల విక్రయాలు నిర్వహించాలని ఆదేశించారు. రైతులకు ఏవైనా సందేహాలు లేదా సాంకేతిక సమస్యలు ఎదురైతే సమీప వ్యవసాయ విస్తరణ అధికారిని లేదా మండల వ్యవసాయ కార్యాలయాన్ని సంప్రదించాలని కోరారు.

# నూతన వాటర్ ప్లాంట్ ప్రారంభోత్సవం

**అడ్డగూడూరు/ఆగస్టు05(జనం సాక్షి)**

యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండల పరిధిలోని మానాయికుంట గ్రామంలో గ్రామపంచాయతీ నిధులతో రూ.2 లక్షల వ్యయంతో నిర్మించిన నూతన వాటర్ ప్లాంట్‌ను సర్పంచ్ నాగయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ నాగయ్య మాట్లాడుతూ, గ్రామ ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించాలనే ఉద్దేశంతో వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. చాలా కాలంగా గ్రామంలో వాటర్ ప్లాంట్ లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలకు ఈ సౌకర్యం కల్పించినందుకు సర్పంచ్ నాగయ్యతో పాటు పంచాయతీ సెక్రటరీ కిరణ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కదారి లింగమల్లు, పంచాయతీ కార్యదర్శి కిరణ్, వార్డు సభ్యులు మార్త వెంకన్న, మహేష్, యాదయ్య, కదారి రేణుక, ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీశైలం, బి.ఆర్.ఎస్ సీనియర్ నాయకులు కదారి సైదులు, గ్రామ శాఖ అధ్యక్షుడు కొమ్మనబోయిన మహేష్, వెంకన్న, హరీష్, రవి, ప్రశాంత్, శ్రీను, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి పనుల జాప్యంపై జనం సాక్షి' కథనానికి ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సానుకూలం

## ఇ ఎల్ వి భాస్కర్ డిమాండ్లకు స్థానిక ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి స్పందన నియోజకవర్గంలోని ఆసుపత్రుల పరిస్థితిపై వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహతో చర్చ

**చౌటుప్పల్ ఆగస్టు 5(జనం సాక్షి)**

చౌటుప్పల్ 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి పనుల తీవ్ర జాప్యం, ప్రజలకు ఎదురవుతున్న ఇబ్బందులపై జనం సాక్షి పత్రికలో వచ్చిన కథనానికి , ఇ ఎల్ వి భాస్కర్ డిమాండ్లకు స్థానిక ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి స్పందించారు. ఆసుపత్రి పనులు వేగవంతం చేసి అక్టోబర్ 30 నాటికి ప్రారంభించకపోతే ప్రజాక్షేత్రంలో దీక్షలు చేపడతామని ఈ ఎల్ వి భాస్కర్ తెలిపారు. దీనికి సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సచివాలయంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజ నర్సింహతో సమావేశమయ్యారు. ఈ భేటీలో మునుగోడు నియోజకవర్గంలోని ఆసుపత్రుల పరిస్థితిపై ప్రత్యేకంగా చర్చించిన ఎమ్మెల్యే, చౌటుప్పల్ ఆసుపత్రి నిర్మాణంపై మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన మంత్రి, చౌటుప్పల్ ఏరియా ఆసుపత్రి నిర్మాణ పనులను ఈ నెలాఖరులోగా పూర్తి చేసి సెప్టెంబర్‌లోనే ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే జాతీయ రహదారి-65 పై జరిగే రోడ్డు ప్రమాద బాధితుల కోసం చౌటుప్పల్‌లో ట్రామా కేర్ సెంటర్, మదర్ అండ్ చైల్డ్ హెల్త్ సెంటర్ అందుబాటులోకి తేనున్నట్లు ప్రకటించడమే కాకుండా, మునుగోడు, నాంపల్లి పీహెచ్‌సీలను 30 పడకల ఆసుపత్రులుగా మార్చడం, మర్రిగూడ సీహెచ్‌సీని 50 పడకలకు విస్తరించడం, నియోజకవర్గంలోని ఆసుపత్రుల అభివృద్ధిపై వారం రోజుల్లో సమగ్ర నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. పత్రికల్లో వచ్చిన వార్తా కథనాలకు, ప్రజా డిమాండ్లకు స్పందించి ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వెంటనే మంత్రి దృష్టికి తీసుకెళ్లడం, దానికి మంత్రి సానుకూలంగా స్పందిస్తూ అధికారులకు స్పష్టమైన గడువు విధించడం పట్ల స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.


100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి పనులను త్వరగా పూర్తి చేయాలి

ఇ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్ చైర్మన్ ఐరుగదిండ్ల భాస్కర్

ఆసుపత్రి అభివృద్ధికి తమ ఫౌండేషన్ తరపున పూర్తి సహకారం అందిస్తా

అక్టోబర్ 1 లోగా పూర్తి చేయకపోతే ధర్నాకు దిగుతాం

03 Aug 2026 - Page 9

# 11కిలోల గంజాయితో వ్యక్తి అరెస్ట్..

## రూ.5.43 లక్షల విలువైన గంజాయి స్వాధీనం..

**భద్రాచలం ఆగస్టు 05 (జనంసాక్షి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా :- భద్రాచలం ఆర్టీసీ బస్టాండ్ పరిసరాల్లో 11 కిలోల గంజాయితో ఓ వ్యక్తిని పోలీసులు అరెస్టు చేసి, సుమారు రూ.5.43 లక్షల విలువైన గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. మత్తు పదార్థాల అక్రమ రవాణా, వినియోగంపై కఠిన చర్యలు తప్పవని భద్రాచలం డీఎస్పీ అరుణ్ కుమార్ హెచ్చరించారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ ఆదేశాల మేరకు మత్తు పదార్థాల నిర్మూలనలో భాగంగా చేపట్టిన ప్రత్యేక తనిఖీల్లో బుధవారం ఉదయం భద్రాచలం పట్టణ ఎస్ఐ బి. రామకృష్ణ పోలీసు సిబ్బందితో కలిసి ఆర్టీసీ బస్టాండ్ పరిసరాల్లో పెట్రోలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసులను చూసి అనుమానాస్పదంగా పారిపోవడానికి ప్రయత్నించిన వ్యక్తిని అదుపులోకి తీసుకుని విచారించారు. పోలీసుల విచారణలో అతను ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం సుకుమా జిల్లాలోని మహిపారా, కొర్ర గ్రామానికి చెందిన వివేక్ విరాట్ నాగ్ అలియాస్ వివేక్ నాగ్గా గుర్తించారు. కలిమేల ప్రాంతానికి చెందిన నితీష్ కుమార్ అనే వ్యక్తి సూచన మేరకు హైదరాబాద్‌కు తరలించేందుకు 11 కిలోల గంజాయిని తీసుకుని భద్రాచలం ఆర్టీసీ బస్టాండ్‌కు వచ్చినట్లు నిందితుడు అంగీకరించినట్లు పోలీసులు తెలిపారు. నిందితుడి వద్ద నుంచి రూ.5,43,500 విలువైన 11 కిలోల గంజాయి, ఒక మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకుని



సీజ్ చేశారు. అనంతరం భద్రాచలం పట్టణ ఇన్‌స్పెక్టర్ ఎం. నాగరాజు కేసు నమోదు చేసి నిందితుడిని రిమాండ్ నిమిత్తం న్యాయస్థానానికి హాజరుపరిచారు. ఈ సందర్భంగా డీఎస్పీ అరుణ్ కుమార్ మాట్లాడుతూ, యువత మత్తు పదార్థాల వినియోగానికి దూరంగా ఉండేలా తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గంజాయి లేదా ఇతర మత్తు పదార్థాల విక్రయం, రవాణా, నిల్వ, వినియోగం లేదా వాటికి సహకరించే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మత్తు పదార్థాలకు సంబంధించిన సమాచారం తెలిసిన ప్రజలు వెంటనే పోలీసులకు తెలియజేయాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

# సూర్యాపేటలో మెట్రో ట్రేడ్ ఫెయిర్ ఎగ్జిబిషన్ ప్రారంభం

**సూర్యాపేట (జనంసాక్షి):**



జిల్లా కేంద్రంలోని అయ్యప్ప స్వామి దేవాలయం వెనుక ఏర్పాటు చేసిన మెట్రో ట్రేడ్ ఫెయిర్ ఎగ్జిబిషన్, జలకన్య షో పట్టణ ప్రజలను అలరించనుందని ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, మాజీ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, సూర్యాపేట మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్ష్మీధి అన్నారు. మంగళవారం రాత్రి వారు ఎగ్జిబిషన్ ను ప్రారంభించి మాట్లాడారు. అందరిని అలరించేలా జలకన్య షోతో పాటు ఆనందాన్ని పంచే ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయడం ఆనందంగా ఉందన్నారు. దూరప్రాంతాలకు వెళ్లే అవసరం లేకుండా జిల్లా కేంద్రంలో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేసిన నిర్వాహకులను అభినందించారు. సామాన్యులకు అందుబాటు ధరల్లో ఎగ్జిబిషన్ ఐటమ్స్ ను ఉంచడంతో పాటు తగిన సౌకర్యాలు కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వెలుగు వెంకన్న, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పాలగాని కృష్ణ, జ్యోతి కరుణాకర్, షేక్ ఫారుక్, నిర్వాహకులు అంకిత్, ఫిరోజ్, అలామ్ తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి..

**కొత్తగూడెం క్రైమ్, ఆగస్టు 05 (జనంసాక్షి) :**




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సైబర్ నేరాల పట్ల ప్రజల్లో అవగాహన కల్పించే ఉద్దేశ్యంతో బుధవారం పాల్వంచలోని ఐఖీ ఫార్మసీ కళాశాలలో సైబర్ అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి పాల్వంచ సబ్ డివిజన్ డి.ఎస్.పి ఆర్. సతీష్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ప్రస్తుతం సైబర్ నేరాలు రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో అపరిచిత వ్యక్తుల ఫోన్ కాల్స్, నకిలీ లింకులు, ఓటీపీలు, బ్యాంకు వివరాలు, సోషల్ మీడియా మోసాలు, పెట్టుబడి మోసాలు, డిజిటల్ అరెస్ట్, పార్ట్ టైమ్ జాబ్ మోసాలు వంటి వాటి పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ వ్యక్తిగత బ్యాంకింగ్ వివరాలు, ఓటీపీలు ఇతరులతో పంచుకోవద్దని, ఏదైనా సైబర్ మోసానికి గురైన వెంటనే 1930 హెల్ప్‌లైన్కు కాల్ చేయడంతో పాటు www.cybercrime.gov.in ద్వారా ఫిర్యాదు చేయాలని వివరించారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కె. సతీష్, పాల్వంచ టౌన్ ఎస్.ఐ టి. నాగరాజు , పాల్వంచ రూరల్ ఎస్.ఐ సురేష్ పాల్గొని విద్యార్థులకు సైబర్ భద్రతకు సంబంధించిన పలు సూచనలు, జాగ్రత్తలు తెలియజేశారు. విద్యార్థులు సోషల్ మీడియాను బాధ్యతాయుతంగా వినియోగించాలని, ఆన్‌లైన్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ టౌన్ మరియు రూరల్ పోలీస్ స్టేషన్ల సిబ్బంది, కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# తెలంగాణ అస్తిత్వ పరిరక్షణే ప్రొఫెసర్ జయశంకర్‌కు నిజమైన నివాళి

## మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్




ఖమ్మం కార్పొరేషన్, ఆగస్టు 5 (జనంసాక్షి) జయశంకర్ చూపిన బాటలోనే తెలంగాణ ఉద్యమాన్ని విజయతీరాలకు చేర్చారు కేసీఆర్. గురువారం తెలంగాణ సిద్ధాంతకర్త, ఉద్యమ మేధావి, పోరాట స్ఫూర్తి ప్రదాత ఆచార్య ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఆయనను స్మరించుకున్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి ప్రొఫెసర్ జయశంకర్ అందించిన సిద్ధాంత బలం, మార్గదర్శకత్వం, త్యాగం చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఆయన చూపిన బాటలోనే తెలంగాణ ఉద్యమాన్ని కేసీఆర్ ముందుకు నడిపించారని, అచంచల సంకల్పం, మొక్కవోని దీక్ష, సాహసోపేత పోరాటంతో ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారని అన్నారు. తెలంగాణ గౌరవాన్ని, సామాజిక?రాజకీయ అస్తిత్వాన్ని, స్వాభిమానాన్ని పరిరక్షించుకోవడమే ప్రొఫెసర్ జయశంకర్‌కు మనం అందించే నిజమైన ఘన నివాళి అని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పునరుద్ఘాటించారు.ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాలకు అనుగుణంగా కేసీఆర్ నాయకత్వంలోని గత బీఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణను దేశానికే ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దిందని పేర్కొన్నారు. వ్యవసాయం, సాగునీరు, విద్యుత్, తాగునీరు, సంక్షేమం, మౌలిక సదుపాయాల అభివృద్ధి వంటి అన్ని రంగాల్లో విశిష్టమైన పురోగతి సాధిస్తూ, సబ్బండ వర్గాల సంక్షేమాన్ని లక్ష్యంగా చేసుకుని సకల జనుల అభ్యున్నతికి కృషి చేయడం ద్వారా ప్రొఫెసర్ జయశంకర్ కలల తెలంగాణను సాకారం చేసే దిశగా కేసీఆర్ ప్రభుత్వం పనిచేసిందని తెలిపారు.



# మాదకద్రవ్యాలు అమ్మిన వారిని పట్టిస్తే రూ.1లక్ష బహుమతి ప్రకటించిన ఇ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్

చౌటుప్పల్, ఆగస్టు 5 (జనంసాక్షి)

మాధక ద్రవ్యాలు అమ్మిన వారిని పట్టిస్తే 1లక్ష రూపాయలు నగదు బహుమతి అందజేస్తామని ఇ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్ తెలిపింది. బుధవారం చండూరు పట్టణ కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్ సహకారంతో చండూరు వాలా టీం సభ్యుల ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల వల్ల కలిగే దుష్ప్రభావాల గురించి చండూరు మున్సిపల్ కేంద్రంలో ర్యాలీ నిర్వహించి అనంతరం పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ అవగాహన సదస్సుకు చండూరు మున్సిపల్ కమిషనర్ ఎల్.మల్లేశం, ఎస్ఐ శివకుమార్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. చిన్న వయసులో విద్యార్థులు, యువత మత్తు పదార్థాలకు అలవాటు పడి చదువు మధ్యలోనే నిలిపివేసి వ్యసనాలకు బానిసవుతున్నారన్నారు.సమాజంలో అసంఘటిత కార్యకలాపాలకు పాల్పడుతూ వారి జీవితాలలో ఆగం చేసుకుంటున్నట్లు తెలిపారు. యువతను పెడతోవ పట్టించే మాదక ద్రవాలను విక్రయించినా, వాటిని సేవించిన కఠినమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు 260 స్టీల్ వాటర్ బాటిల్స్ పంపిణీ

## హై స్కూల్ కు 12,వేల విలువగల సౌండ్ సిస్టం వితరణ

కల్లూరు ఆగస్టు 5 (జనంసాక్షి)

కల్లూరుప్రభుత్వ ఉన్నత పాఠశాల 1989..90 వ సంవత్సరం పదవ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు 12,వేలు విలువగల సౌండ్ సిస్టం మైక్ ను పీఎం శ్రీ గవర్నమెంట్ హైస్కూల్ కు బుధవారం వితరణగా అందించారు.అదే విధంగా19 89.. 90 బ్యాచ్ కి చెందిన సరికొండ అప్పలరాజు తన తండ్రి కీర్తిశేషులు సరికొండ రామరాజు జ్ఞాపకార్థం తాను చదువుకున్నటువంటి ప్రభుత్వ హైస్కూల్ విద్యార్థుల సంక్షేమం కోసం 40 వేల రూపాయల విలువ గల 260 స్టీల్ డ్రింకింగ్ వాటర్ బాటిల్స్ ను తనయులు. సరికొండ చి నీ పల రాజు. సరికొండ అప్పలరాజు, విజయ మోహన రాజు. కృష్ణమోహన రాజు ల ఆర్థిక సౌజన్యంతో పాఠశాల విద్యార్థులకు అందజేశారు. అదేవిధంగా 1989 ..90బ్యాచి విద్యార్థులు ఈ విద్యా సంవత్సరంలో విద్యను అభ్యసించడానికి పేద విద్యార్థినికి 35 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించనున్నట్లు ప్రకటించడం జరిగినది. ఈ కార్యక్రమంలో. బండి నాగేశ్వరరావు మోటమర్రి వేణు. జాఫర్ నాని .మధు వెంకటేశ్వరరావు .బి. శ్రీనివాసరావు షేక్ కమ్లి.బొప్పన శ్రీనాథ్, తుమ్మలపూడి పెద్ద పుల్లారావు. పీఎం శ్రీ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పత్తిపాటి నివేదిత ప్రోగ్రాం కోఆర్డినేటర్ పసుపులేటి వీర రాఘవయ్య పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.







# గౌరాయిపల్లిలో మార్నింగ్ వాక్..

## ప్రజా సమస్యలపై ఆరా తీసిన ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య

యాదగిరిగుట్ట ఆగస్టు 5 (జనంసాక్షి)

యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం గౌరాయిపల్లి గ్రామంలో మార్నింగ్ వాక్ చేసిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య. ఇంటింటికి తిరిగి ప్రజలను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల పురోగతిని పరిశీలించారు. గ్రామంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. సీసీ రోడ్డు ప్రారంభించారు. చేనేత సంఘం పాలక వర్గ ప్రమాణ స్వీకారంలో పాల్గొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి రెండవ విడతలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. గౌరాయి పల్లి గ్రామంలో అనేక అభివృద్ధి పనులు చేపట్టామని తెలిపారు. నియోజకవర్గంలోని చెరువులను నీటితో నింపుతామని తెలియజేశారు. గ్రామంలో నీటి సమస్య రాకుండా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పురోగతి లో ఆలేరు నియోజకవర్గాన్ని ముందు ఉంచమన్నారు. రెండవ విడత ఇందిరమ్మ ఇండ్లను మొదటగా ఆలేరు నియోజకవర్గానికి మంజూరు చెపిస్తామన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో ఆలేరు నియోజకవర్గన్ని తెలంగాణ లో ముందంజలో ఉంచుతామన్నారు.



# 16 వ ఆర్థిక సంఘం పంచాయతీ డెవలప్మెంట్ ప్లాన్ పై సమావేశం..

నేరేడుచర్ల ఆగస్టు 05 (జనంసాక్షి):

మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో 16 వ ఆర్థిక సంఘం సూచనల మేరకు 2026-27 ఆర్థిక సంవత్సరం బ్లాక్ పంచాయతీ డెవలప్మెంట్ ప్లాన్ పై చర్చించి అమోదించటానికి మండల ప్రత్యేక అధికారి, ఎంపీడీఓ అధ్యక్షతన,సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, మండల స్థాయి అధికారులతో సమావేశము ఏర్పాటు చేశారు. అనంతరం టైడ్, అన్టైడ్ పనులపై చర్చించి ప్రతిపాదనలు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో ఎంపీవో , లైన్ డిపార్ట్మెంట్స్,సర్పంచ్ లు , పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు ఆధునిక సాగు పద్ధతులపై శిక్షణ

❍ఆయిల్ పామ్ సాగును విస్తరించాలి

❍జిల్లా వ్యవసాయ అధికారి పీవీ రామన రెడ్డి

భూదాన్ పోచంపల్లి, ఆగస్టు 5 (జనం సాక్షి):

మండలంలోని భీమనపల్లి గ్రామంలో మంగళవారం ఏటీఎంఏ ఆధ్వర్యంలో రైతులకు ఆధునిక సాగు పద్ధతులపై శిక్షణ నిర్వహించారు. పంట వైవిధ్యీకరణ, ఆయిల్ పామ్ సాగు, ఎరువుల వినియోగం తగ్గింపు, కూరగాయల సాగు విస్తరణ, మట్టి పరీక్షలు, అధిక దిగుబడినిచ్చే పంట రకాల ఎంపిక మార్కెట్ అవకాశాలపై రైతులకు అవగాహన కల్పించారు. జిల్లా వ్యవసాయ అధికారి పీవీ రామన రెడ్డి మాట్లాడుతూ వరి ఏకపంట సాగుకు బదులుగా అధిక ఆదాయం అందించే ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని సూచించారు. విదేశాల నుంచి దిగుమతి అవుతున్న పామ్ ఆయిల్‌పై ఆధారాన్ని తగ్గించేందుకు ఆయిల్ పామ్ సాగును విస్తరించాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి ఏడీఏ ఐజాజ్ అలీ ఖాన్, మండల వ్యవసాయ అధికారి ఏ. శైలజ, ఏఈఓలు సీహెచ్. స్వప్న, టీ. శ్వేత, జె. క్రాంతి, జె. నరేష్, డి. పవిత్రన్, శివ, బలరాజు, పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.



# విద్యుదాఘాతంతో ఆవు మృతి

అడ్డగూడూర్/ఆగస్టు 05(జనం సాక్షి )

విద్యుదాఘాతానికి గురై ఆవు మృతి చెందిన సంఘటన అడ్డగూడూర్ గ్రామంలో బుధవారం చోటుచేసుకుంది. అడ్డగూడూర్ మండల కేంద్రానికి చెందిన రైతు బోయపల్లి కంట్లం ఆవు తన వ్యవసాయం పొలం వద్ద మేత మేసుకుంటూ వెళ్తుండగా ప్రమాదవశాత్తు పక్కనే ఉన్న విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ వైర్లకు తగలడంతో ఆవు అక్కడికక్కడే మృతి చెందింది. మృతి చెందిన ఆవును చూసి రైతు కన్నీరు మున్నీరయ్యారు. ఆవు విలువ 70 వేల రూపాయలు ఉంటుందని, ప్రభుత్వపరంగా తనను ఆదుకోవాలని రైతు బోయపల్లి కంట్లం ప్రభుత్వాన్ని కోరారు.



# జనంసాక్షి ఎఫెక్ట్.. చేతి పంపు పునరుద్ధరణ

○ కథనానికి స్పందించిన జిల్లా అధికారులు..
○ ఫలించిన సీపీఐ నాయకుల పోరాటం..

బూర్గంపహాడ్ ఆగస్టు 05 (జనంసాక్షి)

మండల కేంద్రం బూర్గంపహాడ్ నడిబొడ్డున 1986లో ప్రజల అవసరాల కోసం ఏర్పాటు చేసిన చారిత్రక చేతి పంపు అదృశ్యమైన ఘటనపై "జనంసాక్షి" ప్రచురించిన కథనం ప్రభావం చూపింది. కథనం వెలువడిన వెంటనే ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించగా, సీపీఐ నాయకుల నిరంతర పోరాటంతో జిల్లా యంత్రాంగం చర్యలు చేపట్టి చేతి పంపును తిరిగి ఏర్పాటు చేసింది. గతంలో చేతి పంపును తొలగించి అక్కడ ఖాళీ ప్రదేశంగా వదిలేయడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ అంశాన్ని "వరదల్లో దాహం తీర్చిన చారిత్రక హ్యాండ్ పంపు మాయం" అనే శీర్షికతో జనసాక్షి వెలుగులోకి తీసుకురాగా ప్రజల్లో చర్చనీయాంశమైంది. ఈ సమస్యపై సీపీఐ మండల నాయకులు సంబంధిత మండల అధికారులకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసినప్పటికీ స్పందన లేకపోవడంతో, జిల్లా జాయింట్ కలెక్టర్, జిల్లా పంచాయతీ అధికారులను కలిసి చేతి పంపు అవసరం, ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరించారు. దీనికి స్పందించిన జిల్లా అధికారులు యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకుని చేతి పంపును



పునరుద్ధరించారు. చేతి పంపు తిరిగి అందుబాటులోకి రావడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ప్రజా సమస్యను వెలుగులోకి తీసుకొచ్చిన జనం సాక్షి పత్రికకు, సమస్య పరిష్కారం కోసం నిరంతరం కృషి చేసిన సీపీఐ నాయకులకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సీపీఐ మండల కార్యదర్శి సప్పం నాగేశ్వరరావు మాట్లాడుతూ, "ప్రజల సమస్యల పరిష్కారమే కమ్యూనిస్టు పార్టీ లక్ష్యం. సమస్య


వరదల్లో దాహం తీర్చిన చారిత్రక హ్యాండ్ పంపు మాయం..
○ 1986 నుంచి ప్రజలకు సేవలందించిన పంపు అదృశ్యం.. ○ పోలీసులకు ఫిర్యాదు చేయనున్న గ్రామపంచాయతీ
○ బాధ్యులపై చర్యలు తీసుకోవాలని స్థానికుల డిమాండ్
జనంసాక్షి 30 Jul 2026 - Page 2 https://epaper.janamsakshi.org/clip/522866

ఎక్కడ ఉన్నా అక్కడ సీపీఐ పోరాటం కొనసాగుతుంది. ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకొచ్చిన మీడియా పాత్ర కూడా అభినందనీయం" అని పేర్కొన్నారు.

## కల్లూరు డివిజన్ మెంబర్ గా వి ఎం బంజర్ ఎస్ హెచ్ ఓ కే.వెంకటేష్

పెనుబల్లి, ఆగస్టు 5 (జనంసాక్షి):





పోలీస్ యూనియన్ కల్లూరు డివిజన్ మెంబర్ గా పెనుబల్లి మండలం వి ఎం బంజర్ ఎస్ హెచ్ ఓ కే వెంకటేష్ ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు.పోలీస్ యూనియన్ ఎన్నికల్లో జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా సురేష్ , జ్యోతి బసు ఘన విజయం సాధించారు. జిల్లా పోలీస్ యూనియన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ల రెండు స్థానాలకు గాను వి ఎం బంజర్ పోలీస్ స్టేషన్లో మంగళవారం పోలీసు యూనియన్ ఎన్నికలు నిర్వహించారు. 72 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ ఎన్నికల్లో సురేష్, జ్యోతిబసు , రాజమల్లు , రంగారావు లు ఈ నలుగురు అభ్యర్థులు బరిలో నిలిచారు. బుధవారం జరిగిన ఎన్నికల కౌంటింగ్ ఫలితాల్లో సురేష్ 50 ఓట్లు, జ్యోతి బసు43 ఓట్లను సాధించి ఘన విజయం సాధించారు. రాజమల్లు 27, రంగారావు 24 ఓట్లు సాధించారు. విజయం సాధించిన సురేష్, జ్యోతి బసు లకు అధికారులు, తోటి సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేశారు.

## విద్యార్థినులు సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి: సీఐ లక్ష్మి

చండ్రుగొండ, ఆగస్టు 5 (జనంసాక్షి):

చండ్రుగొండలోని కేజీబీవీ (కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం)లో బుధవారం సైబర్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన చండ్రుగొండ సీఐ లక్ష్మి విద్యార్థినులను ఉద్దేశించి ప్రసంగించారు. ప్రస్తుతం సైబర్ నేరాలు రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని ఆమె సూచించారు. అపరిచిత వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్, సందేశాలు, లింకులను నమ్మవద్దని, ఓటీపీలు, బ్యాంకు ఖాతా వివరాలు, పాస్‌వర్డు ఎట్టి పరిస్థితుల్లోనూ ఇతరులతో పంచుకోవద్దని తెలిపారు. సోషల్ మీడియాలో వ్యక్తిగత సమాచారం, ఫోటోలు, వివరాలు పంచుకునేటప్పుడు జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు.

ఏదైనా సైబర్ మోసానికి గురైన వెంటనే ఆలస్యం చేయకుండా సంబంధిత పోలీసు అధికారులకు సమాచారం ఇవ్వాలని, సైబర్ హెల్ప్‌లైన్ ద్వారా ఫిర్యాదు చేయాలని విద్యార్థినులకు అవగాహన కల్పించారు.






## రేగా కాంతారావును వెంటనే బీఆర్ఎస్ నుంచి సస్పెండ్ చేయాలి: కాంగ్రెస్

అశ్వాపురం, ఆగస్టు 5 (జనంసాక్షి):

పినపాక మాజీ ఎమ్మెల్యేపై నమోదైన లైంగిక వేధింపుల కేసు నేపథ్యంలో ఆయనను వెంటనే బీఆర్ఎస్ పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని అశ్వాపురం మండల కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేసింది. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఓరుగంటి రమేష్ బాబు ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఈ మేరకు డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఓరుగంటి రమేష్ బాబు మాట్లాడుతూ, మహిళల పట్ల గౌరవం ఉంటే బీఆర్ఎస్ అధిష్ఠానం వెంటనే క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని అన్నారు. కేసు నమోదైన అంశంపై సత్వర విచారణ జరిపి బాధిత మహిళకు న్యాయం చేయాలని పోలీసు ఉన్నతాధికారులను కోరారు. లేనిపక్షంలో మండల వ్యాప్తంగా మహిళలతో కలిసి పెద్దఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో గాదె కేశవరెడ్డి, వూసా అనిల్ కుమార్, బూరెడ్డి వెంకటరెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, వేములపల్లి రమేష్, కుంజా జాను, కోర్సా కృష్ణ, లంకమల్ల కొండలరావు, బట్టా సత్యనారాయణ, కాకా రాములు, తెల్లం వీరభద్రం, హర్షా నాయక్, మేకల అంజిబాబు, ఆవుల రవి, సోదే వెంకటేశ్వర్లు, మట్టా వీరభద్రారెడ్డి, మాచిరెడ్డి వెంకటరెడ్డి, పగడాల రామిరెడ్డి, తోకల వీరయ్య, మొగిల్ల వెంకటరెడ్డి, సామకూరి వెంకన్న, ఏనుగు కృష్ణారెడ్డి, కొమ్ము భద్రయ్య, చుంచు ఏకాంబరం, బచ్చు వెంకటరమణ, బనోత్ కృష్ణా, జక్కుల వెంకన్న, తెల్లం నాగేశ్వరరావు, తెల్లం నాగరాజు, గొల్లపల్లి నరేష్, తెల్లం వెంకటేశ్వర్లు, వేముల విజయ్, గణపారపు సయిదయ్య తదితరులు పాల్గొన్నారు.



## ఆర్యవైశ్య యువజన విభాగ రాష్ట్ర కార్యదర్శులు గా ప్రదీప్,వినోద్

దమ్మపేట ఆగస్టు 5,(జనంసాక్షి):

తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య యువజన విభాగ సంఘ కార్యదర్శులు గా దమ్మపేట గ్రామానికి చెందిన ఆర్యవైశ్య సంఘ యువకులు చారుగుండ్ల ప్రదీప్, దొడ్డా వినోద్ కుమార్ నియమితులయ్యారు ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు అనిల్ చేతుల మీదుగా నియమకా పత్రాలు తీసుకున్నారు ఈ సందర్భంగా యువకులు మాట్లాడుతూ, రాష్ట్ర స్థాయిలో ఈ పదవులు రావడానికి కృషి చేసిన జిల్లా అధ్యక్షులు దారా రమేష్,మండల అధ్యక్షులు పసుమర్తి రామభద్రరావు కు ధన్యవాదములు తెలిపారు ఆర్యవైశ్య యువజన సంఘ అభివృద్ధి కి కృషి చేస్తామని తెలిపారు ఈ సందర్భంగా పలువురు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు ధారా రమేష్, మండల ఆర్య సంఘ అధ్యక్షులు పసుమర్తి రామభద్రరావు, ఆర్యవైశ్య మహాసభ కార్యవర్గ సభ్యులు దారా మల్లికార్జునరావు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ దారా యుగంధర్, కక్కిరాల రమేష్, దారా ప్రసాద్, అత్తులూరి సతీష్,సురేష్ అత్తులూరి పోసి, వెంకటేశ్వరరావు,ఆర్.జి ప్రదీప్, పలువురు ఆర్యవైశ్య సంఘ నాయకులు అభినందనలు తెలిపారు.

## ఎర్రగట్టు తండాలో ఘనంగా హరితహార కార్యక్రమం

మేళ్లచెరువు జనంసాక్షి

మేళ్లచెరువు మండలం ఎర్రగట్టు తండా గ్రామంలో సర్పంచ్ సోమిరెడ్డి వీరారెడ్డి ఆధ్వర్యంలో హరితహార కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని గ్రామంలోని ప్రభుత్వ స్థలాలు, రహదారుల వెంబడి మరియు ప్రజల ఇళ్ల ఆవరణలలో మొక్కలు నాటారు.ఈ సందర్భంగా సర్పంచ్ సోమిరెడ్డి వీరారెడ్డి మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. పెరుగుతున్న



కాలుష్యాన్ని అరికట్టాలంటే ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని సూచించారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న హరితహార కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో గ్రామ ప్రజలు అందరూ భాగస్వామ్యం కావాలని కోరారు. ప్రతి ఇంటికి కనీసం ఒక మొక్క నాటి దానిని చెట్టుగా పెంచాలని పిలుపునిచ్చారు. మొక్కలు నాటడంతో పాటు వాటికి నీరు అందించి సంరక్షించాల్సిన బాధ్యత కూడా మనందరిపై ఉందని తెలిపారు.గ్రామాన్ని సుందరంగా, ఆరోగ్యకరంగా తీర్చిదిద్దడానికి ఇలాంటి కార్యక్రమాలు నిరంతరం కొనసాగిస్తామని సర్పంచ్ వీరారెడ్డి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు మరియు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## డిగ్రీ అడ్మిషన్లకు స్పెషల్ డ్రైవ్..

విద్యార్థులకు చివరి అవకాశం

భద్రాచలం ఆగస్టు 05 (జనంసాక్షి)

డిగ్రీ కళాశాలల్లో ప్రవేశాల కోసం ప్రత్యేక డ్రైవ్ (స్పెషల్ డ్రైవ్)ను ఆగస్టు 6 నుంచి 11 వరకు నిర్వహిస్తున్నట్లు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జాన్ మిల్టన్ తెలిపారు. ఈ మేరకు బుధవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఇప్పటివరకు దోస్త్ లో రిజిస్ట్రేషన్ చేయని విద్యార్థులు, సీటు రాకపోయిన వారు, సీటు వచ్చినప్పటికీ ఏ కళాశాల లోనూ ప్రవేశం పొందని వారు, అలాగే రిజిస్ట్రేషన్ చేసి వెబ్ ఆప్షన్లు నమోదు చేయని విద్యార్థులందరికీ ఈ స్పెషల్ డ్రైవ్ ద్వారా చివరి అవకాశం కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. అర్హులైన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని డిగ్రీ ప్రవేశాలు పూర్తి చేసుకోవాలని సూచించారు. అలాగే కళాశాలలో ఏర్పాటు చేసిన దోస్త్ హెల్ప్‌లైన్ సెంటర్ ద్వారా ఉచిత సహాయం అందుబాటులో ఉంటుందని ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జాన్ మిల్టన్ తెలిపారు.



## సీతమ్మ సాగర్‌ను అడ్డుకున్నది కాంగ్రెస్ పార్టీయే : బీఆర్ఎస్

**అశ్వాపురం, ఆగస్టు 5 (జనంసాక్షి):**
సీతమ్మ సాగర్ (సీతారామ) ప్రాజెక్టు పనులకు కాంగ్రెస్ పార్టీ గతంలో అడ్డంకులు సృష్టించిందని, రాజీవ్ సాగర్ పేరుతో 2005 నుంచి 2014 వరకు ప్రాజెక్టును పూర్తి చేయడంలో విఫలమైందని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కోడి అమరేందర్ యాదవ్ ఆరోపించారు. అశ్వాపురంలోని బీఆర్ఎస్ మండల కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ సీతారామ ప్రాజెక్టును రీడిజైన్ చేసి ఉమ్మడి ఖమ్మం జిల్లాకు సాగునీరు అందించే దిశగా వేగంగా పనులు చేపట్టారని తెలిపారు. ఐదేళ్లలోనే ప్రాజెక్టు పనుల్లో 90 శాతానికి పైగా పూర్తి చేశామని పేర్కొన్నారు. మారెళ్లపాడు ఎత్తిపోతల పథకం రేగా కాంతారావు చొరవతో మంజూరై పనులు ప్రారంభమయ్యాయని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పనులు మందగించాయని విమర్శించారు. బీఆర్ఎస్ చేపట్టిన ఉద్యమాల ఫలితంగానే మారెళ్లపాడు పనులు తిరిగి ప్రారంభమయ్యాయని అన్నారు. సీతమ్మ బ్యారేజ్ పనులను గతంలో కోర్టు కేసుల ద్వారా అడ్డుకున్న కాంగ్రెస్ నాయకులే ఇప్పుడు పర్యావరణ అనుమతులు తామే తెచ్చామని చెప్పుకోవడం విడ్డూరమని విమర్శించారు. పినపాక నియోజకవర్గంలోని ప్రతి ఎకరాకు సాగునీరు అందే వరకు బీఆర్ఎస్ రైతుల తరపున పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి మర్రి మల్లారెడ్డి, ఈదర సత్యనారాయణ, వెన్న అశోక్ కుమార్, నేలపట్ల సత్యనారాయణ రెడ్డి, చిలక వెంకటరమయ్య, గద్దాల రామకృష్ణ, ముర్రం సమయ్య, దేవనబోయిన మహేష్, డాక్టర్ బాబు, మందా హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## 2034 వరకు పాయమన్నే మన ఎమ్మెల్యే

**పినపాక, ఆగస్టు 05(జనంసాక్షి):**



2034 సంవత్సరం వరకు పినపాక నియోజకవర్గం ఎమ్మెల్యేగా పాయం వెంకటేశ్వర్లు నే ప్రజలు గెలిపిస్తారని, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిసిసి ఉపాధ్యక్షులు గొడిశాల రామనాథం అన్నారు. ఈ మేరకు బుధవారం రామనాథం పత్రికా ప్రకటన విడుదల చేసారు. పినపాక నియోజకవర్గం లో పాయం వెంకటేశ్వర్లు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రతి పేదవాడికి అందుతున్నాయని, ఇందిరమ్మ ఇల్లు, ఇంటింటికి నల్ల, ఉచిత విద్యుత్ గృహజ్యోతి, మహిళా సోదరీమణుల కోసం ఫ్రీ బస్సు వంటి పథకాలతో కాంగ్రెస్ ప్రభుత్వం చరిత్ర సృష్టించిందని, రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీని మరల అధికారంలోకి వస్తుందని అన్నారు. కాగా సింగరేణి ఓసి టు తిరిగి మన ఊరికి రావడం వల్ల కొన్ని వేల మంది కార్మికులకు ఉపాధి కలుగుతుందని, ఇదంతా ఎమ్మెల్యే పాయం గారి కృషివల్లే సాధ్యమైందని అన్నారు. బిఆర్ఎస్ పార్టీకి కాలం చెల్లిందని, ప్రజలు ఎవరు ఓటు వేసే పరిస్థితి లేదని, అవినీతి అక్రమాలతో కూరుకుపోయిన బిఆర్ఎస్ పార్టీని ప్రజలు సమాధి చేస్తారని అన్నారు. బిఆర్ఎస్ నాయకులు ప్రజా ప్రతినిధులు చేసిన అక్రమాలకు అరాచకాలకు అన్యాయాలకు ప్రజలే తగిన బుద్ధి చెబుతారని అన్నారు. 2029 ఎన్నికల్లో ప్రజలు భారీ మెజారిటీతో పాయం నే తిరిగి ఎమ్మెల్యే గా గెలిపిస్తారని, బిఆర్ఎస్ నాయకులకు సవాల్ విసిరారు. ప్రజావిశ్వాసం ప్రజల మద్దతు కూడగట్టుకున్న ప్రజల మనిషి పాయమని కొనియాడారు.



## పార్టీ కోసం కష్టపడే వారికే పదవులు

**చంద్రుగొండ, ఆగస్టు 5 (జనంసాక్షి):**
చంద్రుగొండ మండలంలో వ్యవసాయ సహకార సంఘం పదవుల భర్తీపై రాజకీయ వర్గాల్లో చర్చ కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు. ఇదే సందర్భంలో రావికంపాడు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు భోగినబోయిన కోటేశ్వరరావు బుధవారం విలేకరులతో మాట్లాడుతూ, పార్టీ కోసం కష్టపడి పనిచేసిన వారికి తగిన గుర్తింపు లభిస్తుందనే నమ్మకం తనకు ఉందన్నారు. పార్టీ నాయకత్వం తీసుకునే నిర్ణయాలకు తాము కట్టుబడి ఉంటామని చెప్పారు. అశ్వరావుపేట ఎమ్మెల్యే నాయకత్వంపై తనకు పూర్తి విశ్వాసం ఉందని పేర్కొన్నారు. ప్రజలకు చేరువగా ఉండి అభివృద్ధికి ప్రాధాన్యత ఇచ్చే నాయకత్వాన్ని తాము సమర్థిస్తున్నామని తెలిపారు. పదవులు శాశ్వతం కావని, ప్రజల్లో మంచి పేరు తీసుకొచ్చే అభివృద్ధి కార్యక్రమాలు చేయడమే తన ప్రధాన లక్ష్యమని కోటేశ్వరరావు అన్నారు. పార్టీ బలోపేతం కోసం కార్యకర్తలంతా సమష్టిగా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు.



## వ్యవసాయ రవాణాకు అడ్డంకిగా గుర్రాయిగూడెం-చంద్రుగొండ రహదారి

**చంద్రుగొండ,జూలై 5 (జనంసాక్షి):**
చంద్రుగొండ మండలంలోని గుర్రాయిగూడెం?చంద్రుగొండ ప్రధాన రహదారి పూర్తిగా దెబ్బతిని భారీ గుంతలు ఏర్పడటంతో గ్రామస్తులు, రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వర్షాల కారణంగా రహదారి మరింత అధ్వానంగా మారడంతో ద్విచక్ర వాహనాలు, ఆటోలు, వ్యవసాయ వాహనాల రాకపోకలు ప్రమాదకరంగా మారాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ రహదారిపైనే రైతులు నిత్యం తమ వ్యవసాయ ఉత్పత్తులను మార్కెట్‌కు తరలించడంతో పాటు ఎరువులు, విత్తనాలు, ఇతర వ్యవసాయ సామగ్రిని తీసుకువెళ్తుంటారు. రహదారి దుస్థితి వల్ల రవాణా ఖర్చులు పెరగడంతో పాటు సమయానికి పంటలను మార్కెట్‌కు తరలించలేక నష్టాలు ఎదురవుతున్నాయని రైతులు తెలిపారు. రహదారికి వెంటనే మరమ్మత్తు పనులు చేపట్టాలని డిమాండ్ చేస్తూ బుధవారం గ్రామస్తులు రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. ప్రమాదాలు జరిగేలోపు సంబంధిత అధికారులు స్పందించి శాశ్వత పరిష్కారం చూపాలని వారు కోరారు. ప్రజాప్రతినిధులు, అధికారులు తక్షణమే స్పందించి గుర్రాయిగూడెం?చంద్రుగొండ రహదారిని మరమ్మతు చేసి ప్రజలకు, రైతులకు ఇబ్బందులు తొలగించాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు.

## ఘనంగా బోడేపూడి వర్ధంతి




**ఖమ్మం కార్పొరేషన్,ఆగస్టు 05 (జనంసాక్షి)**
అమరజీవి.. సి.పి.ఎం రాష్ట్ర నాయకులు.. మాజీ శాసనసభ పక్ష నేత కామ్రేడ్ బోడెపూడి వెంకటేశ్వరావు 29 వర్థంతి సభ స్థానిక సిపిఎం ఆఫీస్ నందు జరిగింది.. ఈ సభకు బివికె ట్రస్టు జనరల్ మేనేజర్ వై శ్రీనివాసరావు అధ్యక్షత వహిస్తూ బివికె ట్రస్టు తరుపున చేస్తున్న వివిధ కార్యక్రమాలను వివరించారు.. బోడెపూడి ట్రస్ట్ పేరుతో పేద పిల్లలకు హాస్టల్, నెల నెలా ఉచిత వైద్య శిబిరం, ఉచిత టైలరింగ్ సెంటర్, కంప్యూటర్ సెంటర్, లైబ్రరీ ఇలా అనేక కార్యక్రమాలు చేస్తున్న విషయాలు వివరించారు..ముఖ్య వక్తలుగా విచ్చేసిన సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాదినేని రమేష్, సీనియర్ నాయకులు పొన్నం వెంకటేశ్వరావు మాట్లాడుతూ కామ్రేడ్ బోడెపూడి రైతు నేతగా రైతు సమస్యలపై నిరంతర అసెంబ్లీలో తన గళం వినిపించాడని అందరికీ ఆజాత శత్రువు అని తర తరాలు చెప్పుకోదగ్గ నాయకుడని, ప్రజా ప్రతినిధిగా తనకు తానే సాటిగా ఉన్నాడని.. పాలేరు నుండి శాసన సభ పక్ష నాయకుడిగా ఎదిగిన తీరు, అందరినీ బాబు అంటూ పలకరించే తీరు తనకున్న ఆభరణాలు అనీ చెప్పారు..పార్టీలో సాధారణ కార్యకర్త నుండి జిల్లా కార్యదర్శిగా ఎదిగిన తీరు అందరికీ ఆదర్శం అని అన్నారు. 104 గ్రామాలకు ఫ్లోరైడ్ రహిత నీరు అందించిన ఘనత దానికి బోడేపూడి సుజల స్రవంతి అని పేరు పెట్టడం ఈనాడు కొంత మంది దానిని తొలిగించిన ప్రజల గుండెల్లో చిరస్థాయిగా ఉన్నాడనీ అది ఎవ్వరు తొలిగించలేరని వారి నాయకత్వంలో పని చేసినందుకు గర్వంగా ఉన్నదని తెలిపారు. ఇంకా ఈ సభలో ఈ సభలో యర్రా శ్రీనివాసరావు, మల్లెంపాటి వీరభద్రం, బండి పద్మ,మెరుగు సత్యనారాయణ, కె దేవేంద్ర, పి ఝాన్సీకుమారి, పి ప్రమీల, బండారు రమేష్, నందిపాటి మనోహర్, వాసిరెడ్డి దయానంద్ మరియు బివికె ట్రస్టు సభ్యులు, వివిధ ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు. ముందుగా వక్తలను బివికె సెంటర్ కార్యదర్శి ఎస్ కె అఫ్జల్ వేదిక మీదకు ఆహ్వానించారు. తొలుత బోడేపూడి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ప్రజానాట్యమండలి కార్యదర్శి వి సదానంద్ టీమ్ బోడెపూడి పాటలు పాడి అలరించారు.

## సమస్త జీవరాశి మనుగడ పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు మొక్కలు పెంచాలి

**కల్లూరు ఆగస్టు 5 (జనంసాక్షి)**
సమస్త జీవరాశి కి ప్రాణవాయువును అందిస్తున్న ప్రకృతిని కాపాడుకుంటూ భవిష్యత్ తరాల మనుగడ, పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు మొక్కలు పెంచాలని కల్లూరు మున్సిపాలిటీ చైర్మన్ ధరావత్ మోహన్ నాయక్ ప్రజలకు పిలుపునిచ్చారు. కల్లూరు పట్టణ పరిధి15వ వార్డులో కౌన్సిలర్ యాస నాగమణి శ్రీకాంత్ ఆధ్వర్యంలో చేపట్టిన ఇంటింటికి మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్మన్ మోహన్ నాయక్ పలువురు కౌన్సిలర్లతో కలిసి ప్రారంభించారు. రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఆదేశాల మేరకు ప్రతి ఇంటికి మొక్కల పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టి వార్డులోని ప్రతి ఇంటికి మొక్కలనుఅందజేశారు ఈ సందర్భంగా మున్సిపాలిటీ చైర్మన్ ధరావత్ మోహన్ నాయక్, మాట్లాడుతూ పచ్చదనాన్ని పెంచడం ద్వారానే భవిష్యత్ తరాలకు మేలు జరుగుతుందని, ప్రతి ఒక్కరూ తమ ఇంటి పరిసరాల్లో మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కల్లూరు మండల



కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోట్రు అర్జున్ రావు, కల్లూరు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ ఉస్మాన్, కల్లూరు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆళ్లకుంట నరసింహారావు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు షేక్ బాజీ, శీలం కృష్ణారెడ్డి, పలువురు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## బాటన్న నగర్ వద్ద లారీ ఢీకొని వ్యక్తికి తీవ్ర గాయాలు

**ఆళ్లపల్లి ఆగస్టు 5(జనంసాక్షి)**



మండలం కేంద్రంలోనిరాఘవపురం గ్రామ పంచాయతీకి చెందిన ఆలం మల్లేష్ వయసు45,ఈ రోజు ఉదయం గుండాల మండలం సాయనపల్లి గ్రామానికి వెళ్లి తిరిగి వస్తుండగా బాటన్న నగర్ సమీపాన మూలమలుపు వద్ద బైక్ పక్కన పెట్టి మూత్రం పోస్తుండగా ఇల్లందు నుండి గుండాల వెళ్ళే లారీ బైక్ ను ఢీకొనడంతో మల్లేష్ కు తీవ్ర గాయాలు కాగా చూసిన వాహనదారులు వెంటనే108 కి సమాచారం ఇవ్వడంతో ఆళ్లపల్లి 108 వాహనం సిబ్బంది పరమ సునీల్ కుమార్,ఆకాష్ హుటాహుటీన ఆళ్లపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగిందని తెలిపారు ఆలం మల్లేష్ కుడికాలు విరిగిందని చికిత్స అనంతరం వెంటనే కొత్తగూడెం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించామని వైద్య సిబ్బంది తెలిపారు.